RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 2 VOLUME : 2 | సంచిక : 305 ISSUE NO : 305 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, మే, 24, 2025 Saturday, May,24, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



### తెలంగాణకు కేంద్రం వరాలు

**కవచ్, మిల్లెట్స్ ప్రాజెక్ట్ లకు గ్రీన్ సిగ్నల్**

**కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్,మే,23,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం)తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

# శాసనసభకు రండి..

## ప్రజా సమస్యలపై చర్చించండి..



### 'మీరు ఆ ఒక్క పనిచేస్తే చాలు'.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

**సంగారెడ్డి, మే,23,తెలంగాణ దిశ:** శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు.మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిదన్నారు. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటాం.. ఇందిరమ్మ గుర్తొచ్చిన ప్రతీసారి మెదక్ గుర్తొస్తుందని తెలిపారు. తనచివరి శ్వాస వరకు మెదక్‌ఎంపీగా కొనసాగిన నాయకురాలు ఇందిరమ్మ అనిగుర్తుచేశారు. గతప్రభుత్వ హయాంలో నిమ్జ్ అభివృద్ధి కుంటుపడింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం,భూసేకరణను వేగవంతం చేశాం. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెడతారని చెప్పడానికి సంతోషిస్తున్నా అనికీలక ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌కు కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

# ఆస్ట్రేలియాలో వరద బీభత్సం...




**ఆస్ట్రేలియా ఆగ్నేయ ప్రాంతంలో కుండపోత వర్షాలు, వరద ఉధృతి జలదిగ్బంధంలో 50 వేల మంది... నలుగురి మృతి... ప్రధాని అల్బనీస్ పర్యటన తాత్కాలికంగా వాయిదా..**

**సిడ్నీ,మే,23:** ఆస్ట్రేలియా ఆగ్నేయ ప్రాంతాన్ని భారీ వర్షాలు,వరదలు ముంచెత్తు తున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు జనజీవనం స్తంభించింది. శుక్రవారం నాడు వరద నీటిలో చిక్కు కున్న ఓకారులో ఒక వ్యక్తి మృతదేహాన్ని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ప్రకృతి వైపరీత్యంలో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఈ వారం ఆరంభం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సిడ్నీకి సుమారు 550 కిలోమీటర్ల దూరంలోని కాఫ్స్ హార్బర్ సమీపంలో ఈ మృతదేహం లభ్యమైంది. వరదల కారణంగా దాదాపు 50,000 మంది ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి, జలదిగ్బంధంలో చిక్కుకున్నారని అత్యవసర సేవల సిబ్బంది తెలిపారు. వరద తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో ఇళ్లకు తిరిగి వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. "వరద నీటిలో అనేక కాలుష్య కారకాలు ఉంటాయి. ఎలుకలు, పాములు వంటి విష పురుగులు కూడా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు ఈ ప్రమాదాలను అంచనా వేసుకోవాలి. విద్యుత్ సరఫరా కూడా ప్రమాదకరంగా మారవచ్చు" అని రాష్ట్ర అత్యవసర సేవల ఉప కమిషనర్ డేమియన్ జాన్స్టన్ మీడియా సమావేశంలో వివరించారు.

### ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి

## దీటైన జవాబు: షా



**న్యూఢిల్లీ,మే 23:** ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులతో విరుచుకుపడ్డామని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 22వ సరిహద్దు భద్రతా దళం ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత సాయుధ దళాలపై షా ప్రశంసల వర్షం కురిపించారు. సరిహద్దులను రక్షిస్తున్న జవాన్లకు సెల్యూట్ చేశారు.'పహల్గాం లో ఉగ్రవాదులు మన ప్రజలను దారుణంగా చంపారు. ఈ దాడులతో అన్ని హద్దులూ దాటారు. ఈ దాడి తర్వాత తగిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని అప్పుడే చెప్పారు. అది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.

## గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

### కవిత లేఖపై మంత్రి పొన్నం..




**హైదరాబాద్,మే,23,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎమ్మెల్సీ కవిత లేఖ ఉందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైద రాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ ఏనాడు బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు వేరు కాదనే విషయం మరోసారి వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఆ రెండు పార్టీల వ్యవహారం గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్న చం దంగా ఉందని మండిపడ్డారు. బీజేపీ ఎందుకు బీఆర్ఎస్ ను ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తే.. రాజకీయం అన్నారని.. ఇప్పుడు అదే విషయంలో కేసీఆర్ కూతురే అడుగుతుందని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని మంత్రి ప్రభాకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గులాబీ పార్టీకి పూర్తిగా సరెండర్ అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై కేసీఆర్ ఎలాంటి కామెంట్ చేయకపోవడాన్ని కవిత జీర్ణించుకోలేకపోయిందని, అందుకే అన్ని విషయాలను ఆమె లేఖ ద్వారా బయటపెట్టిందని అన్నారు.

## నాన్నకు లేఖ.. కాంగ్రెస్ వదిలిన బాణం :బండి సంజయ్




**హైదరాబాద్,మే,23,,తెలంగాణ దిశ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు నాన్నకు ప్రేమతో అంటూ రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతోంది. ఆ పార్టీ పాజిటివ్స్, నెగెటివ్స్ అంటూ పేర్కొంటూ లేఖ రాసినట్లు తెలుస్తుండగా.. ఈ ఘటనపై కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా కవిత లేఖపై కేంద్రమంత్రి బండి సంజ య్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాన్నకు లేఖ వ్యవహారంలో కవితను కాంగ్రెస్ వదలిన బాణం గా అభివర్ణించారు. ఇది కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని, తెలంగాణ ప్రజలు దీనిని పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ విఫలమయ్యాయని.. ఈ పార్టీలు కుటుంబ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కుటుంబ సంక్షోభాలను ప్రజలపై రుద్దుతున్నారని మండిపడ్డారు. పాలనలో జరిగిన అవినీతి, మద్యం మాఫియా, భూకబ్జాలు, ఉద్యోగ నియామకాల్లో అక్రమాలను ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.



## మాస్కోలో డ్రోన్ దాడి..

**న్యూఢిల్లీ,మే 23:** ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించిన భారత్.. అంతర్జాతీయంగానూ శత్రుదేశాన్ని ఏకాకినిచేయాలని చూస్తోంది. ఇందులో భాగంగానే దౌత్య యుద్ధాన్ని షురూ చేసింది. పాకిస్థాన్ దుశ్చర్యలను ఎండగట్టేందుకు అఖిలపక్ష బృందాలను విదేశాలకు పంపించింది.పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగిస్తోంది భారత్.తమతో పెట్టుకుంటే ఎట్లుంటదో శత్రుదేశానికి చూపిస్తోంది. ఉగ్రవాదం, జమ్మూ కశ్మీర్ విషయంలో తగ్గేదేలే అని అంటోంది. పహల్గాం దాడి ఉదంతం తర్వాత నుంచి ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ విషయంలో ఇండియా పూర్తి కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌తో ఆ దేశానికి వెన్నులో వణుకు పుట్టించింది. భారత్‌తోయుద్ధం కాదు కదా, ఇటు వైపుఒక్క తూటా పేల్చాలన్నా ఒకటికి పది సార్లు ఆలోచించుకునేలా చేసింది. ఇక్కడితో ఆగని భారత్.. దౌత్య యుద్ధంతో అంతర్జాతీయంగా పాక్‌ను ఏకాకిని చేసేందుకు ప్రయత్నిస్తోంది.



## పెద్దమ్మగుడి వద్ద ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్,మే,23,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన జూబ్లీహిల్స్‌లో కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. 200 కోట్ల విలువ చేసే రెండెకరాల పార్కు స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41లోని పెద్దమ్మ గుడి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ నాలాతో పాటు పార్కుకు కేటాయించిన రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే, ఒక వ్యక్తి ఇంటిని అద్దెకు తీసుకుని, ఆ ఇంటి యజమానికి తెలియకుండానే చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూమిని కబ్జా చేశాడు.

## ఐటీ రంగం అభివృద్ధిలో ప్రభుత్వం కీలకపాత్ర



### - వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణలో ఉన్నత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ), నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) / ఐటీ–ఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. శుక్రవారం మాసబ్ ట్యాంకులోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కార్యాలయంలో ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటీ రంగ అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్‌కు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించాలన్న సీఎం ఆశయాన్ని ఆయన ప్రస్తావించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లుగా మార్చడం ద్వారా విద్యార్థులందరికీ వంద శాతం ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను భారతదేశానికి నైపుణ్య రాజధానిగా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమ, విద్యా సంస్థల సహకారం, మార్కెట్ డిమాండ్ నైపుణ్యాలను అందించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను కల్పించడం వంటి అంశాల ప్రాముఖ్యతలను ఈ సమావేశంలో మంత్రి వివరిం చారు. ఒప్పందం ద్వారాఇంజినీరింగ్,నాన్–ఇంజినీరి ంగ్ విద్యార్థులు,టీజీసీహెచ్ఈ పరిధిలోని యూనివర్శిటీలు, కాలేజీలు, సంస్థల అధ్యాపకులకు ఎమర్జింగ్ టెక్నాలజీలలో నైపుణ్యాలను మెరుగుపరచడా నికి శిక్షణా కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మైక్రో–లెర్నింగ్ కంటెంట్, ఫౌండేషన్,డీప్–స్కిల్లింగ్ కోర్సులతో పాటు ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ అండ్ టెస్టింగ్‌లో ప్రత్యేకమైన ఆఫ్‌లైన్ కోర్సులను అందించనున్నారు.

## నోటీసులకే వణికిపోతే ఎలా..?

### కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ ఫైర్..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మేడిగడ్డలో బాంబులు అని తప్పుడు కామెంట్స్ చేసినందుకు.. ఎన్‌డీఎస్‌ఏపై విమర్శలు చేసినందుకు చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సెక్రెటేరియట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే కాళేశ్వరం ప్రాజెక్టు వైట్ ఎలిఫెంట్ అని కాగ్ రిపోర్ట్ ఇచ్చిందని.. కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాదని, కేవలం బీఆర్ఎస్ నేతల జేబులు నింపుకోవడానికేఅని ఆరోపించారు. రూ. 38 వేల కోట్లతో పూర్తయ్యే తుమ్మిడిహెట్టిని వదిలి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టించారన్నారు. కాళేశ్వరంకు పెట్టిన పైసలతో ఎల్ఎల్‌బీసీ, సీతారాం సాగర్,డిండి ప్రాజెక్టులు పూర్తయ్యేవని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ వికృత, వికారమైన చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం నోటీసులకు భయపడి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని.. నోటీసులకు వణికిపోతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూ. 84 వేలతో మొదలై.. కాగ్ రిపోర్ట్ ప్రకారం రూ.లక్ష 20వేలకు చేరిందన్నారు.తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని తప్పుడు ప్రచారం చేశారని.. కమీషన్లకు కకుర్తిపడి మేడిగడ్డకు బ్యారేజీని తరలించారని ఆరోపించారు. జ్యుడీషియల్ కమిషన్‌ను తప్పుపట్టడం కరెక్ట్ కాదన్నారు. మేడిగడ్డపై బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ఎఫ్ఐఆర్ చేశారని.. అక్కడ బాంబులు ఉన్నాయా లేదా అని ఎందుకు తేల్చలేదని ఫైర్ అయ్యారు. జ్యుడీషియల్ సంస్థ ఇండిపెండెంట్ బాడీ అని..జ్యుడీషియల్ సంస్థకు, ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు హాజరు కావాలని,బాంబులపై అనుమానం ఉంటే కమిషన్ ముందు హాజరై కమిషన్‌కు ఆధారాలు ఇవ్వాలన్నారు.

# కాప్రా చెరువు ప్రాంగణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

**కాప్రా, మే 23, (తెలంగాణ దిశ) :**కాప్రా చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం జిహెచ్ఎంసి ఎల్ బి నగర్ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి కాప్రా చెరువును సందర్శించారు. చెరువు సుందరీకరణ, సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులో కలుషిత జలాలు ప్రవేశించకుండా ఉండే విధంగా నిర్మాణంలో ఉన్న మూడు స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ల పనులను పరిశీలించారు. ఇవి పూర్తయిన తరువాత వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరుతుందన్నారు. దీని ద్వారా నీటి నాణ్యత మెరుగు పడడంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. జోనల్ కమిషనర్ హేమంత్ పటేల్ చెరువులో ఉన్న నడక మార్గం మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు, గ్రీనరీ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన అనుభూతి కలిగేలా, చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా రాబోయే వర్షాకాలంలో నీటి ప్రవాహ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, స్ట్రాటజిక్ నాలా



డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్ డిపి) పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో కాప్రా తహసిల్దార్ శ్రీమతి సుచరిత, మల్కాజిగిరి, కాప్రా మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఎఈ), అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్, ఇరిగేషన్ విభాగానికి చెందిన ఎఈ తదితరులు పాల్గొన్నారు.

## రేపు గ్రామ పాలనాధికారి పరీక్ష...

# ఏర్పాట్లు పూర్తి



**మేడ్చల్ కలెక్టరేట్, మే 23, (తెలంగాణ దిశ) :**గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. కూకట్ పల్లి మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారుఅభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733 720 99 0 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు.

# మేడ్చల్ జిల్లాలో కోవిడ్ కేసు..!

**- ప్రజలు భయపడాల్సిన పనిలేదు**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని**

**డాక్టర్ ఉమా గౌరీ**

**మేడ్చల్ కలెక్టరేట్, మే 23, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం కరోనా పాజిటివ్ కేసు నమోదయింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ ధ్రువీకరించారు. కూకట్‌పల్లి వివేకానంద నగర్ కు చెందిన పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్)గా గుర్తించారు. ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారని తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయిందని, ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు, ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదన్నారు. ప్రస్తుతం ఆయనకు సైతం ఎటువంటి లక్షణాలు లేవన్నారు. పూర్తిగా కోలుకున్నారని స్పష్టం చేశారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించినట్లు ఆమె తెలిపారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారని ఉమాగౌరీ తెలిపారు. ఎవరైనా




జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని ఆమె సూచించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఆమె ఇచ్చారు. వైద్య ఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(యూపీహెచ్ సి లు), బస్తీ లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని ఆమె సూచించారు.

# ఈసీఐఎల్ ఘట్కేసర్ మధ్య 133 రౌండ్ ట్రిప్పుల బస్సులు

**కుషాయిగూడ, మే 23, (తెలంగాణ దిశ) :** ఈసీఐఎల్ – ఘట్కేసర్ ( 281) రూట్ లో ప్రయాణికుల రద్దీ పెరిగిన దృష్ట్యా ప్రస్తుతం నడుస్తున్న 106 రౌండ్ ట్రిప్ లకు అదనంగా 27 ట్రిప్పులను పెంచి మొత్తం 133 రౌండ్ ట్రిప్పులను నడిపిస్తున్నట్లు కుషాయిగూడ ఆర్టీసీ డిఎం మహేష్ తెలిపారు. ఇందు కోసం గతంలో ఉన్న12 బస్సులకు అదనం గా ఐదు బస్సులను పెంచడం జరిగినదన్నారు. ఈసీఐఎల్ నుండి మొదటి బస్సు ఉదయం 5.25 గంటలకు, చివరి బస్సు రాత్రి 10.30 గంటలకు, ఘట్కేసర్ నుండి మొదటి బస్సు ఉదయం 5.00 గంటలకు చివరి బస్సు రాత్రి 10.20 గంటల వరకు ఐదు నిమిషాలు ఫ్రీక్వెన్సీతో బస్సులు నడుస్తాయని తెలిపారు. మూడు మెట్రో డీలక్స్ ఘట్కేసర్ నుండి అఫ్జల్ గంజ్ వరకు మొత్తం 12 ట్రిప్పులు ప్రయాణికుల సౌకర్యార్థం నడుపుతున్నట్లు



ఆయన తెలిపారు. ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి తృతీయ బ్రహ్మోత్సవాలు

**కుత్బుల్లాపూర్, మే 23, (తెలంగాణ దిశ) :**దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ



కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అఫ్జల్ గంజ్ నుంచి చర్లపల్లి రైల్వే టర్మినల్ కు

# 252 రూట్ లో 20 రౌండ్ ట్రిప్పులు

**కుషాయిగూడ, మే 23, (తెలంగాణ దిశ) :**అఫ్జల్ గంజ్ నుండి వయా నాచారం మీదుగా చర్లపల్లి రైల్వే స్టేషన్ కు 252 రూట్ లో 20 రౌండ్ ట్రిప్పులను ఏర్పాటు చేసినట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ తెలిపారు. ఇవి ఉదయం 3.30 నుండి ప్రతి 30 నిమిషాలకు ఒకటి చొప్పున, చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ (17హెచ్) ఈసీఐఎల్, తార్నాక మీదుగా 4 రౌండ్ ట్రిప్పులను 3.30, 4.40, 06, 09 గంటలకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి నేరేడ్ మెట్, బాలానగర్, బోయిన్ పల్లి మీదుగా పటాన్ చెరుకు (రూట్ నెంబర్ 24ఎన్/219) 4.10, 5.20, 6.30 గంటలకు మూడు ట్రిప్పులను ఉదయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైళ్ల రాకపోకలకు అనుగుణంగా అదనపు ట్రిప్పులు కూడా చర్లపల్లి రైల్వే స్టేషన్ కు వివిధ ప్రాంతాల నుండి నడిపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కుషాయిగూడ డిపోలోనే కాళేశ్వరంకు స్పెషల్




బస్సు కోసం ఎవరైనా 30మంది ప్రయాణికులు ఉన్నట్లయితే 911050 5820 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ప్రయాణికులు బస్సు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రేపు సిపిఐ జిల్లా నాలుగవ మహాసభ

**కుషాయిగూడ, మే 23, (తెలంగాణ దిశ) :**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాలుగవ మహాసభలను ఈ నెల 25న ఆదివారం ఉదయం 11 గంటలకు కుషాయిగూడ ఆర్టీసీ డిపో సమీపంలోని బంజారా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు మీడియా ఇంచార్జ్ టి మల్కయ్య తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. సుమారు 500 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారని తెలిపారు.




# టారిఫ్ భయాలను దాటుకొని..



దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. వరుస నష్టాల నుంచి గత వారం లాభాలబాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు.. మదుపరులను అమ్మకాల ఒత్తిడిలోకి నెడుతున్న విషయం తెలిసిందే. దీంతో సూచీలు భారీగా పడిపోతూ వచ్చాయి. అయితే గత వారం ఈ ధోరణికి విరామం ఇచ్చారు మదుపరులు. ఫలితంగానే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,134.48 పాయింట్లు లేదా 1.55 శాతం పుంజుకొని 74,332.58 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 427.80 పాయింట్లు లేదా 1.93 శాతం అందుకొని 22,552.50 దగ్గర ముగిసింది. యుటిలిటీస్, పవర్, సర్వీసెస్, మెటల్, టెలికం, కమోడిటీస్, చమురు-గ్యాస్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్ రంగాల షేర్లు ఆకర్షణీయంగా కనిపించడంతో ట్రంప్ టారిఫ్ భయాలను ఇన్వెస్టర్లు అధిగమించగలిగారు. ఈ క్రమంలో ఈ వారం కూడా మార్కెట్లకు పెట్టుబడుల మద్దతు లభించవచ్చన్న అంచనాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కోలుకుంటే మార్కెట్ సెంటిమెంట్ మరింతగా బలపడే వీలున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,100 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,900–23,200 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు. గమనిక..: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడుదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఇన్వెస్టర్లదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్ లో ముంచేస్తున్నారు..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లో మరో అతిపెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన 'పే పాల్' యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది.

# నిరుపయోగంగా మారిన బీఆర్‌టీఎస్ కారిడార్..!

**విజయవాడ,తెలంగాణ దిశ:** వందల కోట్ల వ్యయంతో ఆర్భాటంగా చేపట్టిన బెజవాడ బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయింది. దాదాపు రూ.150కోట్ల రుపాయల అప్పు, దాని మీద వడ్డీలు తప్ప ఇన్నేళ్లలో ప్రాజెక్టు సాధించిందేమి లేదు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల అనుచరులు ఫుడ్ కోర్టులు నడుపుకోడానికి మాత్రం పనికొస్తోంది.బెజవాడలో బీఆర్‌టీఎస్.. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా యూపీఏ ప్రభుత్వ హయంలో విజయవాడ, విశాఖ నగరాలకు 2008లో ఈ ప్రాజెక్టును మంజూరు చేశారు. 17ఏళ్లు గడిచినా ఇది పట్టాలెక్కలేదు. ఆపేరుతో వందల కోట్ల రుపాయలు ఖర్చు చేశారు. మరోవైపు బెజవా డలో బీఆర్‌టిఎస్ పేరుతో నిర్మించిన రోడ్డు మాత్రం ప్రజాప్రతినిధులు వ్యాపారాలు చేసుకోడానికి అడ్డాగా మారింది.ఫుడ్ కోర్టుల పేరుతో స్టాళ్లను ఏర్పాటు చేసి సొమ్ము చేసుకోవడంలో స్థానిక నేతలు సక్సెస్ అయ్యారు.బెజవాడలో బీఆర్‌టీఎస్ ప్రాజెక్టు 2008లో ఊపిరి పోసుకుంది. అప్పటికే హైదరాబాద్ నగరానికి మెట్రో మంజూరైంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలో నగరాలను కూడా అభివృద్ధి చేసే లక్ష్యంతోఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. నగరంలో ప్రత్యేక కారిడార్‌ల ను ఏర్పాటు చేసిలో ఫ్లోర్ బస్సుల్ని ఆ కారిడార్లలో నడపాలని ప్రణాళిక రచించారు. సత్యనారాయణ పురం పాత రైల్వే ట్రాక్ మార్గంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానికి బీఆర్‌టిఎస్ రోడ్డుగా నామకరణం చేశారుఆ తర్వాత విజయవాడ గ్రీన్ కారిడార్‌లో బస్సులు నడపడానికి నాలుగైదు సార్లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. బందరు రోడ్డు మీదుగా బీఆర్‌టీఎస్ రోడ్డులోకి బస్సుల్ని నడపాలని హంగామా చేశారు. 2010 జూన్ నాటికి 27కోట్ల రుపాయలతో రోడ్డు నిర్మాణంతో పాటు ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా నిర్మించారు. దానిని అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అంతటితో బీఆర్‌టిఎస్ కథ ముగిసిపోయింది. ఆ బస్సులు రాలేదు, బీఆర్‌టిఎస్ పట్టాలుఎక్కలేదు. 23 ఏళ్ల క్రితం నగరం మధ్యలో బందరు రైల్వే ట్రా క్‌నుతొలగించిన తర్వాత ఆ స్థలాన్ని కార్పొరేషన్‌కు స్వాధీనం చేశారు.అందులోనే బీఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం కారిడార్‌ను నిర్మించారు. మొత్తం స్థలాన్ని ఆరు లేన్లుగా విభజించి రెండు వైపులా వాహనాల రాకపోకలు సాగేలా, మధ్య 40అడుగుల రోడ్డులో బీఆర్‌టిఎస్ బస్సులు నడిపేలా రోడ్డును డిజైన్ చేశారు. అందులోనే బస్ షెల్టర్లను కూడా నిర్మించారు. ఇది జరిగి 15ఏళ్లైనా ఆ మార్గంలో బస్సుల రాకపోకలు మొదలు కాలేదుఅదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత బీఆర్‌టిఎస్ రోడ్డు నగరంలో కీలక మార్గంగా మారింది. విజయవాడలో కూడా ట్రాఫిక్ గణనీయంగా పెరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వైపు ప్రయాణించే కార్లు, ఇతర వాహనాలతో పాటు నగరంలో తిరిగే వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఈ క్రమంలో రైల్వే పరిధిలోకి మిగిలిన భూములు ఆక్రమణలకు గురయ్యాయి. సాధారణ వాహనాల రాకపోకల కోసం కేటాయించిన రోడ్లు ఇరుకుగా మారిపోయాయి.విస్తీర్ణం తగ్గడం, వాహనాల సంఖ్య పెరగడంతో బీఆర్‌టిఎస్ కారిడార్‌లో ఉన్న నాలుగు జంక్షన్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సీతన్నపేట గేటు, సత్యనారాయణ పురం, ఫుడ్ జంక్షన్, మధురానగర్ కూడళ్లలో వాహనాలు బారులు తీరుతున్నాయి. అదే సమయంలో రోడ్డు 120 అడుగులకు పైగా వెడల్పు ఉన్నా అందులో వాహనాల వినియోగానికి సగం కూడా అందుబాటులో లేదు. మిగిలిన దానిని బీఆర్‌టిఎస్ కారిడార్‌గా ఉంచేశారు. గత ఐదేళ్లలో వృథాగా ఉన్న ఈ రోడ్డులో ఫుడ్ కోర్టుల నిర్వహణ వ్యాపారం నేతలకు లాభసాటిగా మారిందిట్రాఫిక్ గణనీయంగా పెరిగినా అందుబాటులో ఉన్న రోడ్డును వినియోగించుకోడానికి మాత్రం అధికారులు చొరవ చూపడం లేదు. దీంతో బీఆర్‌టిఎస్ రోడ్డులో ప్రత్యేక కారిడార్ బిచ్చగాళ్లకు ఆవాసంగా, అక్రమ వ్యాపారాలకు కేంద్రంగా మారింది. రెండ్రోజుల క్రితం బీఆర్‌టిఎస్ కారిడార్‌లోకి ఓ వాహనం దూసుకెళ్లడంతో రోడ్డుపై నిద్రిస్తున్న నలుగురు యాచకులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రాజెక్టును ప్రతిపాదించిన సమయంలో దాని కార్యకలాపాల కోసం ప్రభుత్వం ఎస్పీవి ఏర్పాటు చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, ఇతర అధికారులు సభ్యులుగా.. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో దానిని ఏర్పాటు చేశారు. 2010 నాటికి రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారిపోవడంతో బీఆర్‌టీఎస్ క్రమంగా మరుగున పడిపోయింది. విజయవాడ నగర పరిస్థితులు, దానికి ఉన్న భౌగోళిక పరిమితులు, ట్రాఫిక్, రోడ్ల విస్తీర్ణం వంటి వాటిని అంచనా వేయకుండానే ఈ ప్రాజెక్టును చేపట్టారుజవహర్ లాల్ నెహ్రూ పట్టణ పునర్నిర్మాణ పథకంలో భాగంగా విజయవాడకు నిధులు వస్తాయంటూ అప్పటి ప్రజా ప్రతినిధులు హోరెత్తించారు.

# సంపాదకీయం

## లక్ష్మణరేఖ దాటేస్తున్నారా..?

దేశానికి రాష్ట్రపతి ఎంత కీలకమో రాష్ట్రాలకు గవర్నర్ పదవి అంతే కీలకం. వీళ్లద్దరూ భారత రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయో లేదో చూడాలి తప్ప రాజకీయ పార్టీల్లా పాలిటిక్స్ చేస్తే పనిచేయదని క్లారిటీ ఇచ్చింది. గవర్నర్ల విచక్షణాధికారానికి కత్తెర వేసింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న గవర్నర్ల వల్ల అత్యున్నతమైన ఆ ఉన్నత వ్యవస్థకు ఇలాంటి నిబంధనలు విధించాల్సి వచ్చింది. అయితే, ఇకపై ఇలాంటి పరిస్థితిలో మార్పు వస్తుందని అంతా ఆశిస్తున్నారు. గవర్నర్ల నియామకంలో మార్పులు వచ్చినా రాకపోయినా.. ఇప్పుడు, సుప్రీం తీర్పుతో.. గవర్నర్లు దారిలోకి వస్తారనడంలో సందేహం లేదు. ఇక, ఎలాగూ కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి కూడా దాదాపు హెచ్చరికలు వెళ్లినట్లే భావించాలి గనుక.. సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా నడుచుకునే సాహసం అయితే చేయరనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇండియాలో పాలిటిక్స్ ఎంత పీక్స్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, పాలనలో మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతోనే రాజ్‌భవన్‌కు కూడా రాజ్యాంగం అధికారాలు ఇచ్చింది భారత రాజ్యాంగం. ఒకవేళ, ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నా.. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలకు సక్రమమైన సలహాలు ఇవ్వడానికి రాజ్‌భవన్‌లో ఉండే రాష్ట్రపతికి, గవర్నర్లకు విచక్షణాధికారాలు కూడా కట్టబెట్టింది. అయితే, ఇక్కడ కూడా పొలిటికల్ వ్యవహారాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి. "నా ప్రభుత్వం ఫలానా పని చేసిందని గర్వగా చెబుతున్నాను" అనాల్సిన గవర్నర్లు ఆ ప్రభుత్వాలతోనే ఫైట్ చేస్తున్నారు. వివాదాస్పద బిల్లులైతే ఓకే గానీ.. పాలనా పరమైన కీలక బిల్లుల్ని కూడా పక్కనపెట్టేస్తోంది రాజ్‌భవన్. కొన్ని సందర్భాల్లో పాలనకు కూడా అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని రాజ్‌భవన్‌లోనే తొక్కి పెట్టి, కక్ష్యపూరింతంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్‌లను రాజకీయంగా ఉపయోగించుకునే దుస్థితి ఇప్పటిది కాకపోయినప్పటికీ? ఇటీవల కాలంలో ఇది మరింత దిగజారింది. అందుకే, సుప్రీం కోర్టు ఫైనల్ రూల్ ఇచ్చేసింది. ఇకపై బిల్లులను ఇష్టం వచ్చినట్లు ఆపేస్తామంటే కదరదనీ.. గవర్నర్ల విచక్షణాధికారానికి సుప్రీం కోర్టు కత్తెర వేసింది. ప్రజాస్వామ్యాన్ని దాటి గవర్నర్లకైనా? రాష్ట్రపతికైనా సూపర్ అధికారాలు లేవంటూ కుండబద్దలు కొట్టింది. దశాబ్ధంగా దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టుకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించి, రాజ్‌భవన్‌కు పంపుతున్న బిల్లులను సంవత్సరాల తరబడి ఆపేస్తున్నారంటూ ఆందోళనలు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నుండి కేరళ, తమిళనాడు, తెలంగాణా, పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్ వరకు తమ గవర్నర్లపై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపణలు గుప్పించాయి. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి గవర్నర్‌ను తొలగించమని వినతులు కూడా పెట్టారు. ఆయా రాష్ట్రాలు..'తమ గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కొమ్ముకాస్తున్నారని' చెబితే? 'గవర్నర్ ఎందులోనైనా కలుగచేసుకుంటారు' అనే స్థాయిలో గవర్నర్లు మాట్లాడారు. అయితే, ఈ పరిస్థితి నాన్ బిజెపి ప్రభుత్వం ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కంటే కేంద్రం నామినేట్ చేసిన గవర్నర్‌దే రూలింగ్ అనే లెవల్‌కు వెళ్లింది. దేశంలోని మాజీ న్యాయమూర్తులు కూడా ఈ ధోరణిని రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలైతే? గవర్నర్ పదవిని "అసంబద్ధం"గా పేర్కొంటూ రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశాయి. ఇక, ఈ యుద్ధానికి ఇప్పుడు ముగింపు వచ్చింది. ఇటీవల, తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి తీరుపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఏప్రిల్ 11న ఈ తీర్పు కాపీని బహిరంగపరిచింది కోర్టు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పును వెలువరించింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి నుండీ గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండటం చట్టవిరుద్ధమని ప్రకటించింది. సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ రవి ఆమోదించకుండా ఉద్దేశపూరకంగా అడ్డుకుంటున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేయగా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 0 ప్రకారం, గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను ఆమోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో చట్టాల రూపకల్పన ప్రక్రియను ఆలస్యం చేయడానికి అంగీకరించినట్టయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్ధేశిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. 'బిల్లులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థకు గవర్నర్ అవరోధం కలిగించవచ్చన్న అర్థం వచ్చేలా రాజ్యాంగంలోని 0వ అధికరణాన్ని చదువుకోకూడదు' అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆర్టికల్ 0ని ఆర్టికల్ 163తో పాటు చదవాలని కోర్టు వెల్లడించింది. దీని ప్రకారం.. క్యాబినెట్ సలహా మేరకు గవర్నర్ చర్య తీసుకోడానికి కట్టుబడి ఉండాలని" పేర్కొంది. నిజానికి, గవర్నర్ స్థాయిలో ఉన్నవారికి కోర్టుల నుండి మొట్టికాయలు పడటం.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పదవిలో ఉన్న వ్యక్తిని రాజ్యాంగబద్ధంగా నడుచుకోమని పదేపదే చెప్పాల్సిరావడం ఆ పదవికి, మొత్తంగా రాజ్‌భవన్‌కే అవమానంగా మారుతున్న పరిస్థితి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు, రాష్ట్రాల అధికారాలకు తాము అతీతులమన్న తరహాలో వ్యవహరిస్తున్న గవర్నర్లకు ఈ తీర్పు స్పష్టమైన హెచ్చరికే అనుకోవాలి. కాలపరిమితులను దాటితే గవర్నర్ల నిర్ణయాలు కూడా న్యాయసమీక్ష ముందు నిలవాల్సివస్తుందన్న సూచన చాలా మార్పులను తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఇది, ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య సఖ్యతను కుదురుస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు




సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది.

1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.

తొక్కిపట్టిన గవర్నర్: రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వఅధికరణానికిఅను గుణంగా వ్యవహ రించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 0 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాల ను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి.

ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 0 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది. పరిశీలన తంతుకూ పగ్గాలు: రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది. కేరళ పోరాటం: ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్నివిచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది. కేంద్రం బాధ్యత: కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి.

# ఒక్క అడుగుతో పెద్ద మార్పు!



'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు– పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే–'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగాఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదా నితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి%ొ% నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి%ొ% స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది.

అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. 'అభివృద్ధి క్రమం అంతా ప్రకృతి హక్కుల ఉల్లంఘనే' అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్‌టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రకృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇది మానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈ సంపదను కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. 'పక్షులను కాపాడటం అంటే, ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డో లియోఫోల్డ్ అంటారు. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నట్లుగా కలెక్టర్, జడ్జి మాదిరిగా, పర్యావరణ పరిరక్షణకు మనం వేసే ఒక్క అడుగే పెద్ద మార్పునకు దారితీస్తుంది.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు!

## పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు – మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం..!

న్యూఢిల్లీ, : పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగి పోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా.. భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందు కు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారు తుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడదకారణంగా చెట్లను తెగనరికేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజు కూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలం టో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి.

# పంటలపై ఆగని గజదాడులు



**కల్లూరు,తెలంగాణ దిశ:** పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పాళెం, పాతపేట, ఆవులపెద్దిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో రాత్రి నుంచి వేకువజాము వరకు ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేసింది. ముందుగా పాళెంలోని చలపతికి చెందిన అర ఎకరా వరి, సోమశేఖర్‌కు చెందిన అర ఎకరా టమోటా పంటను నాశనం చేశాయి. అక్కడినుంచి ఆవులపెద్దిరెడ్డి గారిపల్లె సమీపానికి చేరుకుని నాగరాజుకు చెందిన అర ఎకరా వరిని తొక్కేశాయి. తర్వాత పాతపేట పంచాయతీ పూరేడువారిపల్లె వద్దకెళ్లి సత్యనారాయణకు చెందిన 50 అరటిచెట్లు, 10 కొబ్బరిచెట్లు, పశుగ్రాసం, వాసుకు చెందిన అర ఎకరా వరిని ధ్వంసం చేశాయి. కల్లూరులోని శ్రీనివాసులు కు చెందిన 5 మామిడిచెట్లు, రైతు మురళికి చెందిన 3 కొబ్బరిచెట్లను విరిచేశాయి. పాతపేట సమీపంలోని చాకిరేవు వంక వద్దకు చేరుకుని పగలంతా తిష్ఠ వేశాయి. ఈ ఏనుగుల గుంపును సదుం మండలం మీదు గా పలమనేరు కౌండిన్య అడవివైపు మళ్లించాలని ఎఫ్‌ఆర్‌వోలు థామస్ సుకుమార్, బాలకృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్‌ఎసవో షఫి, ఎఫ్‌బీవోలు మున్నా, శ్రీదేవి తమ సిబ్బందితో ప్రయత్నం చేశారు. అయితే సాయంత్రానికి మళ్లీ పులిచెర్ల మండలం వైపు అడుగుల వేశాయి. అటవీశాఖ కల్లూరు సమీపంలోని ఎద్దలవారిపల్లె వద్దకు చేరుకున్నాయి.కల్లూరు సమీపానికి ఏనుగుల గుంపు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ రాత్రికి పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ విభాగంలోకి ఏనుగుల గుంపును రానీ యకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.


# కుంకీలతో గజదాడులను అరికడతాం



**కల్లూరు,తెలంగాణ దిశ:** జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల దాడులను అరికట్టేం దుకు త్వరలో కుంకీ ఏనుగులతో రక్షణ చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ అజయ్‌కుమార్ నాయక్, తిరుపతి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం తెలిపారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ సమీపంలోని తూర్పు అటవీ ప్రాంతాన్ని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా డీఎఫ్‌వోలు భరణి, వివేక్, జగన్నాథసింగ్‌లతో కలిసి వారు పరిశీలించారు. పలమనేరు కౌండిన్య అటవీప్రాంతం నుంచి రెండేళ్ల క్రితం పులిచెర్ల మండలంలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో ఏనుగులు దాడులు చేస్తున్న తీరు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఏనుగుల గుం పు సంచరించే అటవీ ప్రాంతాలను మ్యాప్‌లో పరిశీలించారు.ఈ సందర్భం గా అజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ ఏనుగుల గుంపు జనారణ్యంలోకి వస్తుండడంతో జరుగుతున్న నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింద న్నారు.గజదాడులను కుంకీ ఏనుగుల సాయంతో అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఏనుగుల గుంపును కౌండిన్య అటవీప్రాం తం వైపు తీసుకెళ్లేందుకు కుంకీ ఏనుగులను తీసుకొస్తామని తెలిపారు. ఫ్లయింగ్‌స్కాడ్ డీఎఫ్‌వో గురుప్రభాకర్, మదనపల్లె సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు, ఎఫ్‌ఆర్‌వోలు థామస్ సుకుమార్, ప్రియాంక, వేణుగోపాల్, మాధవి, ఫ్లయింగ్ స్కాడ్ ఎఫ్‌ఆర్‌వో చంద్రశేఖర్, డిప్యూటీ రేంజర్ కుప్పుస్వామి, ఎఫ్‌ఎస్‌వో మహ్మద్ షఫీ, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీలో శుక్రవారం రాత్రి పంటలపై గజదాడులు కొనసాగాయి. కొబ్బరి, వరి, మామిడి పంటలకు అపారనష్టం వాటిల్లింది. కుమ్మరపల్లిలో సి. కృష్ణయ్యకు చెందిన 11 కొబ్బరిచెట్లు, 3 మామిడిచెట్లు, ఎం. కృష్ణయ్యకు చెందిన 3 మామిడిచెట్లతో పాటు పశుగ్రాసాన్ని ఏనుగులు ధ్వంసం చేశాయి.వంకాయలపాటివారిపల్లిలో రవీంద్ర నాయుడికి చెందిన ఎకరా వరిపంటను ధ్వంసం చేసిన ఏనుగులు 20 మామిడిచెట్లను విరిచేశాయి.

# మనసు పెడితేనే మహిళా మార్టులు!

**అనంత,తెలంగాణ దిశ:** మహిళా మార్టులు ఈ మధ్య తరచుగా వినిపిస్తున్న పేరు. ప్రభుత్వ భవనంలో కొన్ని మార్టులు ఏర్పాటు చేసి వాటిని డ్వాక్రా గ్రూపులకు అప్పగించి వారి ఉత్పత్తులను అమ్ముకొనేలా రూపొందించి వారి అభివృద్ధికి బాటలు పరిచేలా చేయడమే వీటి ఉద్దేశం. అనంతలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా మహిళా మార్టులు ఏర్పాటు చేయడానికి అన్ని వనరులు ఉన్నా ఇప్పటి దాకా అధికారులు ఆదిశగా కదలిక లేదు. తాజాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో మహిళా మార్టులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పడంతో ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అనంతపురంలో ప్రభుత్వ భవనం ఉంటే మహిళలకు ఉచితంగా ఇచ్చి అక్కడ మార్టు ఏర్పాటు చేయడానికి తన సహకారం అందిస్తానని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మెప్మా అధికారులను సైతం ఆదేశించడంతో అధికారులు స్థలం అన్వేషణ చేస్తున్నారు. అనంతపురం నగరంలో పేద, మధ్య, సంపన్న మహిళలు సైతం డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే సంఘాల్లో సభ్యులుగా ఉండటంతో మనసు పెడితే నగరంలోని పలు ప్రాంతాల్లో కనీసం 10 మార్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అనంతలో మార్టు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నా వైకాపా హయాంలో ఒక్కటీ ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం చొరవ చూపితే ఏర్పాటు సాధ్యం అయ్యే అవకాశం ఉంది. డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఆసక్తి చూపుతున్నారు. లక్ష్యాలు నిర్దేశిస్తుండటంతో రుణం సులభంగా ఇచ్చే అవకాశం ఉంది. బ్యాంకు లింకేజీ ద్వారా ప్రతి సంఘానికి రూ.10 లక్షలు ఇస్తున్నారు. మార్టు ఏర్పాటు చేస్తే అదనంగా రూ.20 లక్షలు ఇస్తారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు ఇచ్చిన రుణం ద్వారా రూ.30 లక్షలు తీసుకొని ఐక్యంగా ఉన్న కొన్ని సంఘాలను కనీసం నాలుగు సంఘాలు రూ.1.20 కోట్లు ఖర్చు చేస్తే ఒక్కో చోట ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇందుకు ఐక్యత, నిబద్ధత, అధికారుల ప్రోత్సాహం ఉంటేనే సాధ్యం



అవుతుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండేళ్ల క్రితమే రెండు మహిళా మార్టులు ఏర్పాటు చేశారు. నార్పలలో ఏర్పాటు చేసిన మహిళా మార్టు ఆశావహంగా సాగుతోంది. ఇక్కడ మండలంలోని మహిళలు అంతా కలిసి ఒక్కో సంఘం సభ్యురాలి నుంచి రూ.200 నుంచి రూ.300 వరకు మహిళా మార్టుకు చెల్లించి సభ్యులు అంతా కలిసి కో ఆపరేటివ్ సొసైటీగా ఏర్పాటు చేసుకోవడంతో అందరూ భాగస్వామ్యులు అవుతారు. మహిళా సంఘంలోని సభ్యులే సరకులు కొనుగోలు చేయడం, నిత్యం మార్కెట్‌కు అనుగుణంగా ధరలు నిర్ణయించి ఇతర ప్రైవేటు వాటి కంటే తక్కువ ధరకు అంటే కొంతవరకు మాత్రమే లాభం ఉంచుకొని విక్రయాలు చేస్తారు. రెండేళ్లకే ఆయా మహిళా గ్రామైక్య సంఘాలకు రూ.8.78 లక్షలు ఆదాయాన్ని జమ చేశారు. బత్తలపల్లిలో ఉన్న మహిళా మార్టును సక్రమంగా నిర్వహించుకోలేక పోవడంతో కనీసం బ్యాంకుకు సక్రమంగా రుణం చెల్లించలేని పరిస్థితి ఉంది. నిబద్ధత, మార్కెట్‌కు అనుగుణంగా, అధికారుల నిత్యం పరిశీలనతో మార్టు నిర్వహిస్తేనే లాభాల బాటలో పయనిస్తుందనడంలో నార్పలలోనే మార్టు నిదర్శనం.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తాం: కలెక్టర్



హిందూపురం,తెలంగాణ దిశ: ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, సర్జన్, స్పెషలిస్టుల సేవలు, ఎన్టీఆర్ వైద్యసేవలు సమర్థంగా సద్వినియోగం చేసుకొని రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ భవనంలో తొలి హెచ్‌డీసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్‌తోపాటు డీసీహెచ్‌ఎస్ ఉపేంద్రనాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ లింగన్న, ఆర్‌ఎంవో డేవిడ్‌రాజు, హెచ్‌డీసీ సభ్యులు విద్యాసాగర్, ప్రభుకుమార్, శ్రీదేవీ పాల్గొని ఆసుపత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వ్యాధి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే అందరి సంకల్పమన్నారు. దీనికి ఉన్న సౌకర్యాలేమిటి, ఇంకా ఎలాంటి సదుపాయాలు అవసరం, అనే విషయాలపై సమావేశంలో కమిటీ సభ్యులు, తాము చర్చించామన్నారు. హెచ్‌డీసీ నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసుపత్రికి ప్రసవానికి వచ్చిన వారిని పూర్తిగా పరిశీలించి ఇక్కడ వైద్యసేవలు అందించేందుకు అవసమైన సౌకర్యాలు లేని సమయంలో మాత్రమే ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయాలని, దీనిపై వైద్యులకు సూచనలివ్వాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఆసుపత్రిలో వైద్యసేవలు కొలిక్కి తీసుకొస్తామని అందులో భాగంగానే ఆర్డీవో తాను ఆసుపత్రిని తనిఖీ చేస్తున్నామన్నారు. సాయంత్రం వేళల్లో ఓపీకి వైద్యులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు హాజరుకాకుండా ఇద్దరు వైద్యులు జీతం తీసుకొంటున్నారని విలేకరులు కలెక్టర్‌తో ప్రస్తావించగా దీనిపై నివేదిక అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవల కౌంటర్, మాతాశిశు ఆసుపత్రిని పరిశీలించి ఫీడింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్‌కు సూచించారు.

## అందని సాగునీరు..

గోవిందరావుపేట,తెలంగాణ దిశ:లక్నవరం జలాశయంలో సమృద్ధిగా సాగు నీరు ఉన్న గోవిందరావుపేట మండలంలోని ఆయకట్టు రైతులకు అందని దుస్థితి నెలకొంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 33.5 అడుగులు (1.945 టీఎంసీలు) దాటి ప్రవహించి ఇటీవల మత్తడి పోసింది. వర్షాలు తగ్గడంతో పంటలు ఎండిపోతున్నాయి. ప్రధాన కాల్వలో పూడిక, పిచ్చిమొక్కలు పెరగడంతో కాల్వల నుంచి నీరు రాక రైతులు అవస్థలు పడుతున్నారు. దీంతో చేసేది లేక మూడేళుగా రైతులందరూ చందాలు వేసుకొని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించడం లేదు. జలాశయంలో సాగుకు సరిపడా నీరు ఉన్న కాల్వల నుంచి నీరు అందక చాలా చోట్ల పొలాలు బీటలు వారుతున్నాయి. లక్నవరం జలాశయానికి ఐదు ప్రధాన కాల్వలు ఉన్నాయి. రంగాపూర్, నర్సింహుల, 1, 2, కోట కాల్వ, శ్రీరాంపతి కాల్వలు ఉన్నాయి. ప్రధాన కాల్వల్లో పూడిక, పిచ్చి మొక్కలు చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. గతంలో రైతుల నుంచి నీటి తీరువా వసూలు చేసి కొంత మొత్తం కాల్వల నిర్వహణకు కేటాయించేవారు. దానిని రద్దు చేయడంతో సమస్య తీవ్రమైంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రధాన కాల్వల పూడికతీత పనులకు నిధులు కేటాయించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దళారులు చెప్పిందే ధర..

# కర్షకుడి ఇంట కన్నీటి ధార

**కొత్తచెరువు,తెలంగాణ దిశ:** జిల్లాను కొద్దిరోజులుగా వరుణుడు వీడటం లేదు. రోజూ ఏదో ఒక సమయంలో పలకరిస్తూనే ఉన్నాడు. కర్షకులకు కన్నీరు మిగిలిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో వరద కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం పెట్టుబడి కూడా చేతికి అందకపోతే ఎలాగని కన్నీరు మున్నీరవుతున్నారు. వర్షాలకు వేరుసెనగ, మొక్కజొన్న, పత్తి, కంది, టమాటా తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, విక్రయించుకునేందుకు మార్కెట్ సౌకర్యం లేక దళారులు చెప్పిన ధరకే విక్రయించు కోవాల్సిన పరిస్థితి వచ్చింది. పంటలు వర్షానికి తడిసిపోవడం, మొల్లకెత్తడంతో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభించకపోవడంతో దళారులు రంగ ప్రవేశం చేసి, నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. తుకాల్లో సైతం మోసాలు చేస్తూ మరింత నష్టం మిగిలిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఇటీవల కురిసన వర్షాలకు 1,488 హెక్టార్లలో పంట దెబ్బతిందని అధికారులు నివేదికలు రూపొందించారు. జిల్లాలో సాగు విస్తీర్ణం 2,44,763 హెక్టార్లు ఉండగా, 1,49,242, హెక్టార్లలో పంటలు సాగు చేశారు. ఇందులో 1488 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలో వేరుసెనగ 580 ఎకరాలు, వరి 612, జొన్న 64, మొక్కజొన్న 127, కొర్ర 24, కంది 34, పత్తి 41, సామ 4, పొగాకు 2 చొప్పున ఎకరాల్లో నష్టం జరిగినట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. జిల్లాలో ప్రధానంగా వేరుసెనగ 1,74,910 హెక్టార్లలో, వరి 5,031, కంది 26,528, ఉలవ 9,193, జొన్నలు 1,418, సజ్జలు 904, మొక్కజొన్న 15,221, కొర్ర 667, పెసలు 1046, అలసంద



924, ఆముదం 3,230, పత్తి 2,339 హెక్టార్లలో పంటలు సాగు చేశారు. తీరా చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో పంటలు నిల్వ చేసేందుకు సౌకర్యం లేక తడిసి దెబ్బతిన్నాయి. 45 కేజీల వేరుసెనగ బస్తా రూ.2500లకే, మొక్కజొన్న క్వింటా రూ.2000లకే దళారులకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొత్తచెరువు మండలం ఇరగంపల్లికి చెందిన రైతు రామలింగం మూడెకరాల్లో వేరుసెనగ సాగు చేశారు. తుపానుకు ముందే రెండెకరాల్లో పంట తొలగించారు. ఎకరాలోని పంట తొలగించి పొలంలో ఉన్నప్పుడే తుపాను పట్టుకుంది. నాలుగైదు రోజులపాటు ఎడతెరిపిలేని వర్షంతో పొలంలో కాయలు తడిసిపోయాయి. దీంతో వేరుసెనగ కట్టే కుళ్లిపోగా కాయలు రంగుమారి, మోసులెత్తాయి. ఎకరాలో పండిన వేరుసెనగ కాయలు విడిపించటానికి రూ.పదివేల కూలి భరించాల్సి వచ్చింది. దెబ్బతిన్న దిగుబడులను కొనుగోలు చేయటానికి వ్యాపారులు ముందుకు రాని పరిస్థితి. పెట్టుబడీ దక్కడం లేదని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# విభిన్న ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్



**అనంత ,తెలంగాణ దిశ:** బుక్కరాయ సమద్రంలో గంగేశ్వరి నిర్వహిస్తున్న ఫ్లోర్ క్లీనింగ్ యూనిట్‌ను పరిశీలిసున్న డీపీఎం గంగాధర్ పరిశ్రమలు పెట్టి ఉత్పత్తులను సులువుగా తయారు చేసినా మార్కెటింగ్ చేయడం కష్టతరమయ్యేది. డ్వాక్రా మహిళా గ్రూపులు తయారు చేసిన వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యం ఉండేది కాదు. దీంతో విభిన్నంగా ఉన్నా స్థానికంగానే విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించారు. పలు సరికొత్త మార్కెటింగ్ విధానాలను తెరపైకి తీసుకొచ్చి మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దే దిశగా తొలి అడుగుపడింది. ఇప్పుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించి.. ఈ-కామర్స్‌లో విక్రయించు కొనే విధంగా అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా అధికార యం త్రాంగం కసరత్తు ప్రారంభించింది. గృహాలంకరణ వస్తువులు, తినుబం డారాలు ఏవైనా గ్లోబల్ మార్కెట్‌లో ప్రవేశించాలంటే ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) వేదిక ద్వారా సాధ్యం. ఈ విధానంలో ఇంట్లో నుంచే విక్రయాలు సాగించవచ్చు. ప్రస్తుతం లావాదేవీలు ఆన్‌లైన్ డిజిటల్ తరహాలో ఉన్నాయి. గార్లదిన్నె, నార్పల, రాప్తాడు, బుక్కరాయ సముద్రం, అనంతపురం, డి.హీరేహాళ్, యాడికి, కంబదూరు, పామిడి తదితర ప్రాంతాల్లో వేరుసెనగ, ఆముదం, సన్‌ఫ్లవర్ నూనెలు, పట్టు చీరలు, వాటర్ బాటిళ్లు, డోర్ కర్టెన్లు, గార్మెంట్స్, ఫినాయిల్, స్వీట్లు, బిస్కెట్లు, మిల్లెట్స్, ఫ్లోర్ క్లీనర్ టూవీలర్ బ్యాగులు, లెదర్ బొమ్మలు, బెల్లం, మసాల పొడర్లు గుర్తించారు. నాణ్యత, నవ్యతతో కూడిన ఉత్పత్తు లకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. పలు రకాల ఉత్పత్తులు మంచి గుర్తింపు వస్తోంది. గార్లదిన్నెలో చిరుధాన్యాలతో తయారు చేసిన రాగి మాల్టు, చిక్కీలు, నిప్పట్లు ఇప్పటికే ఓఎన్‌డీసీలో పొందుపరిచారు రుద్రంపేటలో తయారు చేసే గిఫ్టులు, గృహ అలంకరణ వస్తువులను ఆన్‌లైన్‌లో ఉంచారు. రాప్తాడు మండలంలో బిస్కెట్లు తయారీలో మహిళలు ముందుంటున్నారు. జన్మభూమి నగర్‌కు చెందిన ముత్యాలమ్మ మహిళా సంఘం సభ్యురాలు సుమియా డోర్ డెకరేషన్ ఫ్లవర్స్‌ను ఉత్పత్తి చేస్తూ అమ్మకాల్లో ముందుంటోంది.

# బాధ్యత తీసుకోండి...బాగు చేయండి

**అనంతపురం,తెలంగాణ దిశ:** కరవు జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగునీరు అందించే తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ఆధునికీకరణ పనులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో కనీసం తాత్కాలిక మరమ్మతులూ చేయించలేదు. డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువల్లో కంపచెట్లు పెరిగి నీరు చివరి ఆయకట్టుకు అందని పరిస్థితి నెలకొంది. ప్రధాన కాలువ ఎక్కడికక్కడ గండ్లుపడి బలహీనంగా మారింది. ఫలితంగా తుంగభద్ర నీరు 2,600 క్యూసెక్కులకు గాను 1,800 క్యూసె క్కులే తీసుకుంటున్నారు. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆధునికీకరణ పనులపై రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి వేగంగా ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన బాధ్యత కూటమి ప్రజాప్రతినిధులపై ఉంది. ఇప్పుడు ప్రయత్నాలు మొదలుపెట్టి వచ్చే వేసవిలో పనులు జరిపించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గడిచిన ఐదేళ్లలో నిర్వహణ లేకపోవడంతో ప్రధాన కాలువలపై ఉన్న వంతెనలు చాలావరకు కూలిపోయాయి. అక్కడ క్కడ గండ్లు పడి కట్ట బలహీనంగా తయారైంది. తూములు ధ్వంసమయ్యా యి.ప్రధాన కాలువపై అత్యవసరంగా చేపట్టాల్సిన 11 పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయా పనులపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చలు జరిపారు. ఈక్రమంలో రూ.35 కోట్లు విలువైన పనులకు జల వనరుల శాఖ అనుమతులు మంజూరు చేసింది. టెండర్లు ఖరారు చేసి వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. రూ.35 కోట్లతో కణేకల్లు చెరువు 3వ తూము, పీఏబీఆర్, ఎంపీఆర్ డ్యాంలకు



సంబంధించిన రెగ్యులేటర్లు, అండర్ టన్నెళ్లు, 5 వంతెనలు, 15 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మాత్రమే అనుమతులు ఇచ్చింది. ఆధునికీకరణకు శాశ్వతప్రాతిపదికన పనులు పూర్తి చేస్తేనే ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రజాప్రతినిధులు ఆ దిశగా చొరవ చూపాల్సి ఉంది. 2007లో రూ.463 కోట్ల అంచనాతో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. ఆరు ప్యాకేజీలుగా విభజించి 2019 నాటికి 67 శాతం పూర్తి చేశారు. ధరలు పెరగడంతో మిగిలిన పనులు పూర్తిచేయడానికి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాం. టెండరు ప్రక్రియ పూర్తయ్యాక వేగంగా పనులు జరిగేలా చొరవ చూపుతాం. ఆరు ప్యాకేజీల పరిధిలో ఆధునికీకరణ పనులకు సంబంధించి అంచనాలు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం నుంచి ఆమోదం తీసుకుని వీలైనంత వేగంగా పనులు మొదలుపెడతాం.

# పల్లె చిత్రం.. మారుతోంది



**సూళ్లూరుపేట,తెలంగాణ దిశ:** జిల్లాలోని 34 మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ మేరకు జిల్లాలో రూ.3,907.10 లక్షలతో 911 పనులు చేపట్టారు. ఈనెల 14 నుంచి 20 తేదీల మధ్య ప్రతి పంచాయతీలో పల్లె పండగ పేరుతో భూమిపూజ చేశారు. అనంతరం పనులు పట్టాలెక్కిస్తుండటంతో గ్రామాల్లోని వీధులు చాలావరకు సీసీ రోడ్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. పనులన్నింటినీ సంక్రాంతిలోగా పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇప్పటికే ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించారు. గుత్తేదారులు సంబంధిత ఎంపీడీవోల వద్ద ఎంవోయూ చేసుకోవాల్సి ఉంది. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, పరిశీలించనున్నారు. ఎప్పుడూలేని విధంగా ఈదఫా ఉపాధిహామీ పథకం చీఫ్ విజిలెన్సు ఆఫీసర్‌గా ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించారు. ఎక్కడైనా నిధులను దుర్వినియోగం చేస్తే చీఫ్ విజిలెన్సు ఆఫీసర్ ఆధ్వర్యాన వారి బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోనుంది.నులన్నింటినీ సంక్రాంతిలోగా పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇప్పటికే ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించారు. గుత్తేదారులు సంబంధిత ఎంపీడీవోల వద్ద ఎంవోయూ చేసుకోవాల్సి ఉంది. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. పనులు ప్రారంభించాం .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె పండుగ పేరుతో పనులు ప్రారంభించాం. గ్రామాల్లో రద్దీ ఉండి, ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రోడ్లను గుర్తించి, ఆ మేరకు సీసీ రహదారులు నిర్మిస్తున్నాం. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మాదే. చెల్లింపులు ఎంపీడీవో పరిధిలో జరుగుతాయి.

# ఆస్తి తగాదాలో తండ్రిని హతమార్చిన తనయుడు



**యాడికి,తెలంగాణ దిశ:** తండ్రి అన్న మమకారం కూడా లేకుండా తనయుడే ఆయన్ను అతి కిరాతకంగా హత మార్చిన ఘటన యాడికిలో జరిగింది. ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదం కాస్త హత్యకు దారి తీసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వీరన్నపల్లి గ్రామానికి చెందిన వర్రా లక్ష్మీనారాయణ(48)కు ఇద్దరు భార్యలు. మద్యానికి బానిసగా మారిన లక్ష్మీనారాయణ ఇద్దరు భార్యలను వదిలి తాగుతూ జులాయి తిరుగుతుండేవాడు. యాడికిలోని వెంగమనాయుడు కాలనీలో మొదటి భార్య వరలక్ష్మి, కుమారుడు కార్తిక్ నివాసం ఉంటున్నారు. లక్ష్మీనారాయణ తల్లి నారాయణమ్మ పేరు మీద ఐదెకరాల పొలం ఉంది. ఆస్తి తగాదాపై కోర్టుకు సైతం వెళ్లారు. ఆస్తి అంతా తాగుడుకే కేటాయిస్తుండటంతో పలుమార్లు కుటుంబ సభ్యులు గొడవలు పడ్డారు. ఈక్రమంలో బుధవారం కుంటకట్ట సమీపంలో తారసపడిన తండ్రితో కుమారుడు ఆస్తి విషయంలో వాదనకు దిగాడు. అదికాస్త ఘర్షణకు దారి తీసింది. అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేయడంతో తండ్రి కుప్పకూలిపోయాడు. ఆ వెంటనే కుమారుడు తనతోపాటు తెచ్చుకున్న కత్తితో గొంతు కోశాడు. దీంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అనంతరం నిందితుడు కార్తిక్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. రెండో భార్య రమాదేవి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈరన్న తెలిపారు.

# ఇసుక వున్నా దారి లేదు..



శ్రీ కుశస్థలిలో ఇసుక వున్నా దారి లేదు..శ్రీ ఓ రైతు పొలంపై వెళ్లాలంటే ట్రిప్పుకు రూ. 500 చెల్లించాలి శ్రీ టిడిపి నాయకులకు ఒత్తాసు పలుకుతున్న అధికారులుప్రజాశక్తి –విజయపురం: రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితం అని చెప్పినా విజయపురం మండలంలో అది ఎక్కడా అమలు కావటం లేదు. కేవీ శ్రీరామపురం వద్ద కుశస్థలి నదిలో ఇసుక వుంది. కానీ ట్రాక్టర్ వెళ్లడానికి దారి లేదు. దీంతో ఇసుక దొరకడం కష్టంగా మారింది. దీన్ని అదునుగా తీసుకొని కొందరు ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ ఇసుకను రూ. 5 వేలుకు అమ్ముకొంటున్నారు. అయితే ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళితే.. రూ. 5వేలుకు ఇసుక అమ్ముతున్న వారి వద్ద ఇసుక కొనుగోలు చేయవద్దని ఉచిత సలహా ఇస్తున్నారే తప్ప%ా%ఎక్కవ ధరకు ఇసుక అమ్ముతున్న ట్రాక్టర్ యజమాన్యంపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కుశస్థలి నదికి వెళ్లాలంటే దారి లేదు.. విజయపురం మండలంలోని కేవీ శ్రీరామపురం కుశస్థలి నదిలో వెళ్లడానికి దారి లేదు. ఇటీవల ఇసుక తరలించకుండా అధికారులు దారిని మూసి వేశారు. అంతే కాకుండా ఇటీవల వరదకు దారి కొట్టుకొని పోవడంతో దారి పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ఇసుక ఉన్నా ట్రాక్టర్ వెళ్లడానికి దారి లేకపోవడంతో బయట వ్యక్తుల వద్ద అధిక ధరలకు ఇసుక కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు పొలంలోనే దారి కుశస్థలి నదిలో దారి లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఓ రైతు దీన్ని ఆసరగా చేసుకుని తన పొలంలో దారి ఏర్పాటు చేసుకున్నాడు.ుజమాన్యంపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కుశస్థలినదికి వెళ్లాలంటే దారి లేదు.. విజయపురం మండలంలోని కేవీ శ్రీరామపురం కుశస్థలి నదిలో వెళ్లడానికి దారి లేదు.

ఇటీవల ఇసుక తరలించకుండా అధికారులు దారిని మూసి వేశారు. అంతే కాకుండా ఇటీవల వరదఆ రైతు తన ట్రాక్టర్‌ను నదిలోకి తీసుకెళ్లి ఇసుక తీసుకొని వచ్చి మండలంలో రూ. 5వేలు విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నాడు. ఎందుకంటే తన ట్రాక్టర్ తప్ప, మిగిలిన వారు ఎవ్వరూ ఆ దారిలో వెళ్లకూడదని ఆ రైతు హెచ్చరిస్తున్నాడు.

వెళితే ఓట్రాక్టరుకు రూ.500 వసూలు చేస్తున్నాడు. దీంతో ఇసుకకు డిమాండ్ ఎక్కువైంది. ఇప్పటికైనా అధికారులు కుశస్థలి నదిలో దారి ఏర్పాటు చేస్తే ఇసుక ఉచితంగా లభిస్తుందని వెంటనే దారి ఏర్పాటు చేయాలని ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు.

# ప్రత్యేక శిబిరాలు పెట్టి ఏంలాభం?



**చీరాల,తెలంగాణ దిశ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు ఎంతో కీలకమైంది. ఆధార్ నవీకరణకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో లక్షల మంది ఇంకా దూరంగా ఉన్నారు. మంగళవారం నుంచి  వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో పుర కమిషనర్లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినా ఆధార్ నవీకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గంటలు తరబడి వేచి ఉన్నా.. సర్వర్ మొరాయించడంతో తిప్పలు తప్పడం లేదు. జిల్లాలోని 96 సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం 64చోట్లే పని చేస్తున్నాయి. మార్పులు చేర్పులు చేయడానికి అక్కడి డిజిటల్ సహాయకులకు ప్రత్యేక శిక్షణ సైతం అందించారు. చీరాల మండలం గవినివారిపాలెంలో ఉదయం కంప్యూటర్ ఆన్ చేయగా.. సాయంత్రం 4 వరకు పని చేయకపోవడం విశేషం. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సాంకేతిక సిబ్బంది సాయం తీసుకుని కొన్నిచోట్ల సరిచేశారు. మరికొన్ని చోట్ల మాత్రం సమస్య కొనసాగింది. తొలి రోజు అతికష్టం మీద 1170 దరఖాస్తులను పరిష్కరించినట్లు చెబుతున్నారు. రెండోరోజు గురువారం ఆన్‌లైన్ అవాంతరాలు కొనసాగడంతో ఈ సంఖ్య 633కి పడిపోయింది. జిల్లా వ్యాప్తంగా కొన్ని ఇబ్బందులు తమ దృష్టికి వచ్చినట్లు వార్డు, గ్రామ సచివాలయల జిల్లా అధికారిణి సువార్త పేర్కొన్నారు. సమస్యలు ఎదురైతే ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

# మట్టి అక్రమ తవ్వకాలు నిజమే..!



**అమరావతి,తెలంగాణ దిశ:** వైకాపా పాలనలో మట్టిమాఫియా రెచ్చిపోయింది. అధికారమే అండగా అడ్డగోలు తవ్వకాలు చేసి అక్రమార్జనకు పాల్పడ్డారు. పర్యావరణానికి తూట్లు పొడిచి సొంత జేబులు నింపుకున్నారు. స్థానికులు ఆందోళన చేసినా..అధికారులు అడ్డుకున్నా అక్రమ తవ్వకాలు మాత్రం ఆగలేదు. 2019లో వైకాపా అధికారంలోకి రావడంతోనే చేబ్రోలు మండలంలో అక్రమ తవ్వకాలు మొదలయ్యాయి. నాణ్యమైన గ్రావెల్ లభిస్తుండడంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాలకు ఇక్కడి నుంచి మట్టి తరలించారు. నియోజకవర్గ నేత అండదండలతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేశారు. గోరంత అనుమతులు తీసుకుని కొండంత తవ్వకాలు చేశారు. రూ.కోట్ల జరిమానాలు వేస్తున్నా వెరవక అక్రమ తవ్వకాలు సాగించారంటే అక్రమార్కులు ఏస్థాయిలో ఆర్జన చేశారో వారికే తెలియాలి. ఇక్కడి నుంచి గ్రావెల్ తరలించి రూ.వందల కోట్లు సొమ్ము చేసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో అప్పటి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేయడంతో వైకాపా ప్రభుత్వంలోనే అధికారుల బృందం తనిఖీలు చేసి నివేదిక ఇచ్చింది. వీరనాయకునిపాలెం, శేకూరు గ్రామాల పరిధిలో 2020 నుంచి 2022 డిసెంబరు వరకు మూడేళ్ల వ్యవధిలో జరిగిన తవ్వకాలను పరిశీలిస్తేనే లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిఅక్రమంగా తవ్వితరలించినట్లుఅధికారుల బృందం గుర్తించింది. రెండు గ్రామాల్లోనే ఈస్థాయిలో అక్రమ తవ్వకాలు జరిగితే వడ్లమూడి, శలపాడు, సుద్ధపల్లి తదితర ప్రాంతాల్లో ఎంతస్థాయిలో అక్రమాలు జరిగాయో నిగ్గు తేల్చాల్సి ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో చేబ్రోలు మండలంలో గత అయిదేళ్లలో జరిగిన మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. వీరనాయకునిపాలెం, శేకూరు గ్రామాల్లో భూగర్భగనుల శాఖ నుంచి అనుమతి తీసుకుని నలుగురు తవ్వకాలు చేశారు. వీరంతా శేకూరులోనే అనుమతులు తీసుకున్నారు. 2020 నుంచి 2022 డిసెంబరు వరకు 22 మందికి తాత్కాలిక ప్రాతిపదికన అను మతులు ఇచ్చారు. తాత్కాలిక అనుమతుల ద్వారా 1,81,521 క్యూబిక్ మీటర్లు గ్రావెల్ తవ్వారు. ఇందుకు రూ.90,26,440 వసూలు చేశారు. 2019 నుంచి 2022 మధ్య అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలించే వారి నుంచి రూ.1.10 కోట్ల జరిమానా భూగర్భగనుల శాఖ వసూలు చేసింది.

# రెవెన్యూ అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలి : కలెక్టర్




**రాజంపేట,తెలంగాణ దిశ:** రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని స్థానిక కళాంజలి కల్యాణమండపంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజంపేట డివిజన్ తహాశీల్దార్‌లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు విఆర్‌ఒలు, విఆర్‌ఎలతో రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయం, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ల పరిశీలన, హైకోర్టు, ఆర్‌టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసుల గురించి చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలలో భూసే కరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, ఎస్ఎల్ఎ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఎ దరఖాస్తుల పై సమీక్షించారు. పిజిఆర్ఎస్ సిఎంకు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని తెలిపారు. రాజంపేట డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించారని అన్నారు. కోర్టు కేసులు లోకాయుక్త, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. బదిలీ అయిన విఆర్‌ఒలను వెంటనే రిలీవ్ చేయాలని తహాశీల్దార్లకు సూచించారు. బదిలీ అయిన ప్రదేశంలో విర్‌ఒలు విధుల్లో చేరాలని, విధుల్లో చేరని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జెసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ఆయా అంశాల్లో తహాశీల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని చెప్పారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని ఈ మేరకు నిబంధనలను అవగాహన కల్పించుకొని మండల వారీగా పారదర్శకంగా విచారణ చేసి%ా% సిఎస్‌డిటి, డిఎస్‌ఒలతో సంప్రదించి రేషన్ కార్డులు జారీ చేయాల్సిన జాబితాను రూపొందించాలని పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి, సర్వే శాఖ జిల్లా అధికారి భరత్‌కుమార్, డిఎసఒ, తహసిల్దార్లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఆధునిక శిక్షణ



**మంగళగిరి,తెలంగాణ దిశ:** మారుతున్న సమాజానికి తగ్గట్టుగా నూతన డిజైన్లు ఉత్పత్తికి అవసరమైన శిక్షణ నేతన్నలకు ఇచ్చి వారు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. మంగళగిరిలో మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన చేనేత వీవర్స్ శాలను  పరిశీలించారు.కార్మికులకు లభిస్తున్న ఆదాయం, ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నేతన్నలు తన కుటుంబ సభ్యులని వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి లోకేశ్ తనకు చెప్పినట్లు వివరించారు. నూతన డిజైన్లపై శిక్షణ ఇవ్వడంతోపాటు మంత్రి లోకేశ్ ఉపాధి కల్పిస్తున్నారన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ తిరిగి అమల్లోకి తెస్తామన్నారు. దసరా పండగ దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన చేనేత కార్మిక కుటుంబాలకు రూ.25 వేలు పరిహారం, నూలుకోసం అదనంగా మరో రూ.5 వేలు అందజేస్తామన్నారు. వీవర్స్ సర్వీసు సెంటర్ల ద్వారా 6 వేల మందికి, 5302 నూతన డిజైన్లు రూపొందించి శిక్షణ ఇచ్చామ న్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 375 శిక్షణ తరగతులు నిర్వ హించామన్నారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, నాయకులు జానకీదేవి, దామర్ల రాజు, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు

# ‘సూపర్‌సిక్స్’పై శ్రద్ధ పెట్టండి : సిపిఎం



**కడప,తెలంగాణ దిశ:** ఎన్నికల ము ందు టిడిపి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.  సిపిఎం జిల్లా కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు, అమ్మకు వందనం, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, దీపం పథకం కింద ఇస్తున్న మూడు సిలిండర్ల కూడా స్పష్టత లేదని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుక విధానంలో కూడా ఆచరణలో చాలా గందరగోళం ఉందని, ఎన్నికల ముందు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని, ఛార్జీల భారం వెయ్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజల పైన విద్యుత్ భారాలు వేస్తుందని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని, ఇప్పుడు బాబు కూడా అదే బాటలోనే పయనిస్తున్నారన్న విషయాన్ని ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమ కోసం గతంలో దీక్షలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రంలో ఎన్‌డిఎలో భాగస్వామ్యం అయినా కూడా వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పరిశ్రమలు తీసుకురావడంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 14,15 తేదీలలో నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, నికర జలాలు, పరిశ్రమల కోసం జిల్లా మహాసభలలో చర్చించి, భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభల సందర్భంగా ర్యాలీ, ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారన్నారు. జిల్లా మహాసభలు జయప్రదానికి సహాయ, సహకారాలు అందించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్ జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

**కడప,తెలంగాణ దిశ:** కడప నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. నగరంలోని సంజన్న సర్కిల్ నుంచి మాసాపేట రోడ్డు వరకు నూతనంగా నిర్మించిన బిటి రోడ్డును టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వివేకానంద రెడ్డి ఎమ్మెల్యే మాధవిని, శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాటలు చెప్పి చేతల్లో చూపలేకపోయిందని విమర్శించారు.



# డిసెంబరులో రాజధాని పనులు ప్రారంభిస్తాం



**మంగళగిరి,తెలంగాణ దిశ:** రాజధాని పరిధిలోని 30 గ్రామాలను సమానంగా అ భివృద్ధి చేస్తామని, త్వరలో అన్ని పనులు ప్రారంభమవుతాయని పుర పాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిడమర్రు, కురగల్లు గ్రా మాలకు చెందిన 10 మంది రైతులు 17 ఎకరాల భూమిని రాజధాని అవసరాలకోసం స్వచ్ఛందంగా భూ సమీకరణకు ముందు కొచ్చి అంగీకార పత్రాలను అందించారు. మంత్రి నారాయణ ఆ పత్రాలను స్వీకరించి సీఆర్డీఏ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 360 కి.మీ. రోడ్లు, సుమారు 3 వేల అంతర్గత రోడ్లు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం భవనాలు, అసెంబ్లీ, హైకోర్టు తదితర నిర్మాణ పనులను డిసెంబరులో ప్రారంభిస్తామన్నారు. ‘30 గ్రామాల్లో మూడు వేల ఎకరాలు ఇంకా భూ సమీకరణకు రావాల్సి ఉంది. కొంతమంది రైతులు ప్రస్తుతం భూములిచ్చేందుకు తమను సంప్రదిస్తున్నార’ని తెలిపారు. రైతులు ఎవరు ముందుకొస్తారో మిగిలిన ప్లాట్లలో వారికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రైతు సోదరులు ఎంతోమంది ముందుకొస్తున్నా రన్నారు. కురగల్లు, నిడమర్రు, తుళ్లూరు మండలం రాయపూడిలో 21 ఎకరాలు రైతులు ఇచ్చారన్నారు. నిర్మాణాలను నిపుణులు పరి శీలించి ఇబ్బంది లేద న్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టులను రద్దుచేసి మళ్లీ టెండర్లు ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ సీఆర్డీఏ అధికారులు చేపట్టారని వెల్లడించారు. సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ సాయిసూర్య ప్రవీణ్‌చంద్, డిప్యూటీ కలెక్టర్ భీమారావు, తహసీల్దార్ ఆంజనేయులు, ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు నియంత్రణకు మార్గం ఏదీ ?

ఉమ్మడి జిల్లాలో తరచూ గంజాయి పట్టుబడుతోండటం ఆందోళన కలిగిస్తోంది. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి రోడ్డు, రైలు మార్గానా మహమ్మారి ఇక్కడికి చేరుతోంది. గత 8 నెలల వ్యవధిలోనే ఎక్సైజ్, పోలీసు అధికారులు కిలోల కొద్ది గంజాయిని పట్టుకోవటాన్ని గమనిస్తే దందా ఏ మేరకు సాగుతుందో అర్థమవుతోంది. మరోవైపు గంజాయికి గ్రామీణ యువత, విద్యార్థులు బానిసలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తున్న విషయం. అనారోగ్యానికి గురవుతామని తెలిసిన వారు మత్తు వీడటం లేదు. ఎక్కువగా నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి వినియోగిస్తున్నారు. స్థానికులు, ఇతర రాష్ట్రాల వారు ఇక్కడికి రైల్వే మార్గంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్నారు. రామగుండం, పెద్దపల్లి, ఓదెల, పొత్కపల్లి, బిజిగిరిషరీఫ్, జమ్మికుంట రైల్వేస్టేషన్లు మహారాష్ట్ర, ఒడిశా,ఏపీ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉండటంతో అక్కడి నుంచి గంజాయిఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చేరుతోంది. రోడ్డు మార్గంలో రవాణా చేస్తూ కూడా నిం దితులు పట్టుబడ్డ దాఖలాలు ఉన్నాయి. జమ్మికుంట రైల్వేస్టేషన్ వద్ద ఓ మహిళ 400 గ్రాముల గంజాయితో స్థానిక ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. జమ్మికుంటలో ఉంటూ మహారాష్ట్రకు చెందిన వ్యక్తులతో రైల్వే మార్గంలో గంజాయి రవాణా చేస్తున్న విచారణలో తేలింది.

# రహదారుల అభివృద్ధికి అభ్యంతరం!?

**వరంగల్,తెలంగాణ దిశ:** జిల్లాలో అడవులు విస్తరించిన ప్రాంతాల్లో రహదారుల ప్రగతి కుంటుపడుతోంది.. ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి రూ.కోట్లు కేటాయించినా.. అటవీ శాఖ అనుమతుల్లేవంటూ ఆ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు. దీంతో ఏళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. కంకర తేలి.. గుంతలతో కనిపిస్తున్న ఈ రోడ్డు భూపాలపల్లి జిల్లా మ హాముత్తారం మండలం నిమ్మగూడెం నుంచి యత్నారం వెళ్లే దారి.. 16 కి.మీ మేర నిర్మాణానికి ప్రభుత్వం రూ.16కోట్లు కేటాయించగా శంకు స్థాపన చేశారు. అనంతరం అటవీ శాఖ అధికారులు అనుమతుల్లేవంటూ నిలిపేశారు. ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. అత్యవసర సమయంలో 108 వాహనం చేరుకోలేని పరిస్థితి.. కొంతవరకు తారురోడ్డు.. కొంత మట్టిరోడ్డుతో కనిపిస్తున్న చిత్రం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి నుంచి దుబ్బగూడెం వరకు వెళ్లే రోడ్డు. 36 కి.మీ దూరం గల రహదారికి 2016–17ఆర్థిక సంవత్సరంలో రూ.35 కోట్లు కేటాయించారు. 2017లోనే ఒప్పందం చేశారు. 18 కి.మీ వరకు తారు రోడ్డు వేశారు.ఇంకా 18 కి.మీ నిర్మాణ పనులు చేస్తుండగా అటవీ శాఖ అనుమతుల్లేవంటూ అడ్డుకుంది. దాంతో కర్నెగండి ప్రజలు వాగులను దాటుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాతఅలుబాక నుంచి సీతారాంపురం వెళ్లే రోడ్డు మధ్యలో ప్రయాణికులు వంకను దాటుతున్న దృశ్యమిది.. ముత్తారం గ్రామాన్ని కలిపే ఈ రహదారి 5.5 కి.మీ ఉంటుంది. రోడ్డు మధ్యలో నాలుగు కల్వర్టులు, తారు వేసేందుకు సర్కారు 2020–21లో రూ.6.5కోట్ల నిధులు కేటాయించింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో 2021 జనవరిలో పనులకు శంకుస్థాపన చేశారు. పనులు మొదలుపెట్టకముందే అనుమతుల్లేవంటూ అటవీ శాఖ అడ్డుకుంది. మహ



బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లాయి నుంచి గూడూరు మండలం ఊట్ల వరకు 8కి.మీ రహదారికి సర్కారు 2018లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రూ.3.60 కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించి మధ్యలో కల్వర్టుల నిర్మాణం చేశారు. మట్టిపోసి చదును చేసి కంకర పోశారు. ఇంతలో అటవీశాఖ అధికారులు పనులను అడ్డుకున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ రోడ్ల నిర్మాణ పనుల్లో అటవీ శాఖ అనుమతులపై సమీక్షించారు.నిలిచిన పనుల్లో పురోగతి వస్తుందని ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు. అటవీ స్థలాలకు బదులుగా ప్రభుత్వ స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉంటే వెంటనే కేటాయించి అటవీ అనుమతులు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మాన్యం భూమి మాయం..?

**సూర్యాపేట,తెలంగాణ దిశ:** జిల్లాలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దేవాలయాల సంఖ్య 146. ఈ దేవాలయాలకు అనుబంధంగా 7,332 ఎకరాల భూమి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఆయా భూముల్లో 3,477 ఎకరాల భూమిని లీజ్‌కు ఇచ్చారు. ఆయా భూముల ద్వారా రూ.1.44 కోట్ల ఆదాయం వస్తుంది. 1,506 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్లు గుర్తించారు. దేవుడి మాన్యం భూములను చాలాఏళ్లుగా కొంతమంది సాగు చేస్తున్నారు. దేవాలయాల భూములు రిజిస్ట్రేషన చేయించడానికి అవకాశం లేదు. అయినా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. చివ్వెంల మండలం ఉండ్రగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి చెందిన 11ఎకరాల భూవివాదం అటవీ, దేవాదాయ శాఖల మధ్య నడుస్తోందన్నారు. దేవుడి భూములను కబ్జా చేసిన 9 మందిపై హైకోర్టులో, దేవాదాయ శాఖ ట్రిబ్యూనల్‌లో 12మందిపై కేసులు నడుస్తున్నాయి. దేవుడి మాన్యం భూముల ఆక్రమణ కేసులు ఒక్కటి కూడా రెవెన్యూ శాఖలో లేవని అసిస్టెంట్ కమిషనర్ సులోచన తెలిపారు. దేవుడి మాన్యం భూములను సాగు చేస్తున్న రైతులు ఏడాదికి రూ.3,500లు కౌలు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయినప్పటికీ చాలా మంది రైతులు చెల్లించిన దాఖలాలు లేవు. ఆత్మకూరు(ఎస్) మండలం కందగట్ల గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 654 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను కోడూరు, కొమ్మాల, కందగట్ల, మంగలితండా, లోయపల్లి, తిమ్మాపురం, కోమటపల్లి గ్రామాలకు చెందిన రైతులు కబ్జా చేసి సాగు చేస్తున్నారు. ఈ భూముల మీదుగా ఎస్సారెస్పీ కాల్వ తవ్వడంతో దేవాదాయ శాఖకు ప్రభుత్వం అప్పట్లో కొంత పరిహారం చెల్లించింది. ఆ డబ్బులతోనే దేవాలయ అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద వేతనాలను చెల్లిస్తున్నారు. కబ్జా చేసుకుని వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి అధికారులు కౌలు వసూలు చేయడంలేదు. కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నా దేవాలయానికి ఆదాయం



ఒక్క పైసా కూడా రావడంలేదు. సన్నకారు రైతులే కాకుండా బడారైతులు సైతం దేవుడి మాన్యం భూములు కబ్జా చేశారు. అర్వపల్లి మండలంలోని శ్రీయోగానంద లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూములు సుమారు 750 ఎకరాలకు పైగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూములన్నీ ఆ మండలంలోని కొన్ని గ్రామాలు, తండాలకు చెందిన వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకుని సాగు చేస్తున్నారు. అయితే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి అధికారులు నోటీసులు ఇచ్చి మౌనంగా ఉండిపోయారు. అయితే ఆయా భూముల సర్వే నెంబర్లను బయటకు వెల్లడించడానికి కూడా అధికారులు జంకుతున్నారు. భూములన్నీ ఇప్పటికే అన్యాక్రాంతం కావడంతో వాటిని తిరిగి తమ పరిధిలోని తీసుకురావడానికి అధికారులు మీనవేషాలు లెక్కపెడుతున్నారు. అర్వపల్లి మండలకేంద్రంలోని సర్వే నెంబరు 220 నుంచి 224 వరకు, 226 నుంచి 276 వరకు, 278 నుంచి 292 వరకు, 327 నుంచి 351 వరకు, 451 నుంచి 455 వరకు దేవుడి మాన్యం భూములు ఉన్నట్లు సమాచారం. ఈ భూములను కబ్జా చేసి సాగులో ఉన్న రైతులు నుంచి ధూప, దీప, నైవేద్యం కింద దేవుడి మాన్యం వసూలు చేయడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు.

# బలోపేతం దిశగా బడులు..



**మానుకోట,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో మండల విద్యాశాఖాధికారులకు విద్యావిషయక, పరిపాలనా అంశాలకు సంబం ధించి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శిక్షణ నిర్వహించనుంది. విద్యాశాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలపై సమగ్రశిక్ష పథకాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తారు. కొన్నేళ్లుగా జిల్లాలో కేవలం ముగ్గురు రెగ్యులర్ ఎంఈఓలతో మాత్రమే నడుస్తోంది. గత నెలాఖరులో మండలాల్లోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకే ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పజెపుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకుజిల్లాలో 18మండలాలకు ఎంఈఓ లు నియమితులయ్యారు. అన్ని మండలాలకు విద్యాశాఖాధికారులు రావడంతో బడులు బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఎంఈఓలు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది కొత్తవారు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎంఈవోలం దరికీ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. మండల విద్యావ్య వస్థలో ఎంఈఓలు నిర్వహించే బాధ్యత కీలకం.

విద్యాశాఖ ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన విద్యాపథకాల సక్రమ అమలుకు వీరి పర్యవేక్షణ ప్రధానం. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు పేరిట 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందిచేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలవుతోంది. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం లిప్ కార్యక్రమం జరుగుతోంది. త్వరలో జాతీయ సాధన సర్వే (నాస్)ను నిర్వహించనున్నారు. ఇంకా పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకం,పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ లాంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యాప్రమాణాల పెంపుదల, సక్రమ పరిపాలనపై ఎంఈఓలకు ఇచ్చే ఈ శిక్షణ బడుల బలోపేతానికి దోహదపడగలదని భావిస్తున్నారు.

# మద్దతు ధరలేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు..!?



**ఖమ్మం,తెలంగాణ దిశ:** బహిరంగ మార్కెట్లో తెల్ల బంగారం ధరలు తిరోగమనం దిశకు చేరుతుండడంతో పంటను సాగు చేసిన రైతులు చిత్తు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాణిజ్య పంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్న పత్తిని ఉమ్మడి జిల్లా రైతులు గడిచిన కొన్నేళ్లుగా ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. అనువైన నేలలు పుష్కలంగా ఉండడంతో దశాబ్దాలుగా రైతులు పత్తి సాగుకు ప్రాధాన్యమిస్తున్నారు. అదే తరహాలో ఈ ఏడాది కూడా ఏకంగా 2.10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. సాగు ఆరంభంలో భౌగోళిక, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడం, గులాబీరంగు పురుగు ఉధృతి కూడా లేకపోవడం వంటి కారణాలతో రైతులు రెట్టింపు ఉత్సాహంతో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. తీరా పంట పూత, కాత దశకు చేరుకునే సమయంలో ఒక్కసారిగా వరుస తుపాన్లు, రికార్డు స్థాయి వర్షాలు, భారీ వరదలు వచ్చాయి. దీంతో పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు నిరాశ ఎదురైంది. వరదల కారణంగా కొన్ని మండలాల్లో ఈ పంట మొత్తానికే తుడిచిపెట్టుకుపోయింది. వర్షాలను తట్టుకొని పంట నిలిచిన ప్రాంతాల్లో పత్తి చీడపీడల ఆశించడం వంటివి ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పంటను కాపాడుకునేందుకు రైతులకు మరింత పెట్టుబడి భారం పెరిగింది. అప్పటికే మార్కెట్లో పత్తి ధర క్వింటాకు రూ.8 వేల వరకు పలుకుతుండడంతో మద్దతుకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని రైతులు అంచనా వేశారు. తీరా కొత్త పంట మార్కెట్‌కు చేరుకునే సమయంలోనే ప్రైవేట్ ఖరీదుదారులు వారి మాయాజాలానికి తెరతీశారు. దీంతో నెల రోజుల నుంచి పత్తి ధరలు పతనమవుతూ వస్తున్నాయి. పేరుకు మాత్రం ఒకటీ రెండు లాట్లకు గరిష్ఠ ధర ఆన్‌లైన్‌లో బిడ్డింగ్ చూపుతున్నారు. మిగిలిన పంటకు రూ.5,500 నుంచి రూ.6,500 వరకే ధర పెడుతున్నారు. అయితే భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు కూడా తలకిందులవుతున్నాయి. గడిచిన మూడు నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో పత్తిసాగు గణనీయంగా పెరుగుతోంది. మార్కెటింగ్‌కు అనువైన అవకాశాలు, జిన్నింగ్ మిల్లులు ఉండడంతో ఇదే అదునుగా భావించి రైతులు.. తెల్లబంగారం సాగు చేస్తున్నారు. అయితే రాన్రానూ బీటీ విత్తనాల్లో నాణ్యతా లోపం, కాస్త భిన్నమైన వాతావరణం కారణంగా ఈ ఏడాది తీవ్రనష్టాలను మిగిల్చింది. సాధారణంగా ఎకరానికి పంట సాగు దిగుబడి 10 – 15 క్వింటాళ్లు వస్తుంది. అయితే ఈ ఏడాది ఎకరానికి 4 %–% 5 క్వింటాళు మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. దీంతో సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా పూడే అవకాశం లేదని వాపోతున్నారు.

# మోడల్ మార్కెట్‌కు మోక్షం ఎప్పుడో?

**మహబూబాబాద్,తెలంగాణ దిశ:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.61 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్(సమీకృత శాకాహార, మాంసాహార దుకాణ సముదాయ భవనం) ప్రారంభోత్సవానికి మోక్షం లభించడం లేదు. 2021లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భవన సముదాయానికి పలు పథకాల కింద రూ. 5.61 కోట్లు మంజూరు చేసింది. స్థల సేకరణ సమస్య, వ్యాపారుల మధ్య విభేదాలతో సకాలంలో పనులు ప్రారంభం కాలేదు. గాంధీపార్కులో తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. సభలు, వాకింగ్, క్రీడలు, ఇతర కార్యక్రమాలకు వినియో గించాల్సిన గాంధీ పార్కును ఖాళీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా రు. సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణంలో వివిధ ప్రాంతాల వారికి సౌకర్యంగా ఉండేందుకు కొత్త బజార్‌లో మూడు బ్లాకుల్లో ఈ సమీకృత భవన నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం, పట్టణ ప్రగతి, 14వ ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ నిధులు, ఎస్‌డీఎఫ్ పథకాల నుంచి రూ.5.61 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారు ఆలస్యంగా పనులు ప్రారంభించారు. చేసినపనులకు బిల్లులు రానందున గుత్తేదారు నిర్మాణ పనులను నిలిపివే శారు. ఇతర పథకాల ద్వారా గుత్తేదారుకు నిధులు చెల్లించినా, సరిపోవడం లేదంటూ 20 శాతం పనులను వదిలివెళ్లారు. పూర్తిగా పనులు కాకముందే 2023 మే 30న అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హడావుడిగా భవనాన్నిప్రారంభించి వెళ్లారు. ఆఒక్కే రోజు వ్యాపారం జరిగింది. మళ్లీ ఆభవన సముదాయం ఖాళీగా ఉండడంతో మద్యపాన ప్రియులకు, అసాం ఘికకార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఆసముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు పరికరాలను, ఇతర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.అప్పటి నుంచి ఆభవనం నిరుపయోగంగానే ఉంటోంది. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే




మురళీనాయక్ ఆ భవనాన్ని సందర్శించి అసంపూర్తిగా ఉన్న కొన్ని పనులతోపాటు దుకాణ సముదాయం లోకి కోతులు జొరబడకుండా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తర్వాత కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వివాదంతో భవనం ప్రారంభం కావడం లేదు.దుకాణాల కేటాయింపులో అనుకూలమైన గదులు కేటాయిస్తామని కొందరు దళారులు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలుఉండడంతో ముఖ్య ప్రజాప్రతినిధి సంబంధిత అధికారు లపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. అందరి సమక్షంలో డ్రా పద్ధతిన దుకాణాలు కేటాయిస్తే వివాదాలు ఉండవని స్థానికులు సూచిస్తున్నారు. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఆ భవనాన్ని వారం రోజుల్లో ప్రారంభించకుంటే తాము ఆక్రమించుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో భవన ప్రారంభం వివాదం చర్చనీయాంశంగా మారింది. కాగా సమీకృత మార్కెట్ భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీందర్ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

**మామిళ్లగూడెం,తెలంగాణ దిశ:** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా తమ ప్రభు త్వం చర్యలు తీసుకుంటున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరాఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో టీస్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్, బస్టాప్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని, వారు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. ఏటా స్వయం సహాయక సంఘాలకు రూ.20 వేల కోట్లను వడ్డీలేని రుణాలుగా అందిస్తామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీకి అవసరమైన అద్దె బస్సుల సరఫరాను ఇక నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ.. మహిళాశక్తి క్యాంటీన్ ఏర్పాటు వల్ల



ఇక్కడ 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగులు, హస్తకళల అభివృద్ధి సంస్థల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సుబ్బారావు, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్వో రాజేశ్వరి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# కొనుగోళ్లలో జాప్యం..దళారుల ఇష్టారాజ్యం!



**జనగామ,తెలంగాణ దిశ:** ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు కొను గోలుప్రక్రియలో ఎదురు చూపులు తప్పడం లేదు. వరి కోతలు పూర్త యి, ధాన్యాన్ని ఆరబోసి అమ్మకాలకు సిద్ధం చేసినా, క్రయవిక్రయాలు ఎప్పుడు జరుగుతాయోనని రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతు న్నారు. జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలుజి ల్లాలో 30శాతం మాత్రమే ప్రారంభం కావడంతో, అన్నదా తలు దళారు లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. రాష్ట్రంలో ని మిగతా జిల్లాలతో పోలిస్తే జనగామలో వాతావరణ, వనరుల దృష్ట్యా విభిన్నమైన సాగు కొనసాగుతోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే 30–45 రోజుల ముందస్తుగానే సాగు పనులు ప్రారంభమవుతాయి. దీంతో వరి కోతలు సెప్టెంబరు చివరి నుంచే ప్రారంభం కావడంతో ధాన్యం దిగుబడి వస్తోంది. అధికారులు ఇందుకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడంతో ప్రైవేటులో దళారులు తక్కువకే కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వానాకాలంలో 2.06లక్షలఎ కరాల్లో సన్న, దొడ్డు రకాల వరి సాగుకాగా4.20 లక్షల మె.ట ధాన్యం దిగుబడి రానుందని అధికారులు అంచనా.ఇందుకు తగ్గట్లుగానే కేంద్రా ల నిర్వహణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో ధాన్యం తూర్పార పట్టిస్తున్న రైతు పేరు నామాల ఎల్లయ్య జనగామ మండలం వడ్లకొండ గ్రామం. స్థానికంగా గత 10 రోజుల క్రితం 50 బస్తాల ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై ఎనిమిది రోజులు పూర్తయినా, ఇంకా ప్రక్రియ జరగడం లేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగితే గన్ని సంచులు రాలేదంటూ కాలం వెళ్లదీస్తున్నారని రైతు వాపోయాడు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 30–40 శాతం కోతలు పూర్తైనా జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలతోనే సరిపెడుతోంది. కేంద్రాలకు రావాల్సిన గన్ని సంచులు అందకపోవడం, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు లేకపోవడంతో వర్షాల ముప్పు ప్రైవేటు వ్యాపారులకు రూ.1800–1900 వరకు విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

# అంగన్‌వాడీల్లో అరకొర సేవలు




**అశ్వారావుపేట,తెలంగాణ దిశ:** చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది కొరత వేధిస్తున్నది. ఖాళీలను భర్తీ చేయకుండా సర్దుబాటు చర్యలతో సరిపెడుతుండడంతో ఉన్నవారిపై అదనపు భారం పడుతున్న ది. పక్క కేంద్రాల సిబ్బందిని సర్దుబాటు చేస్తుండడంతో రెండు కేంద్రా లకు న్యాయం చేయలేక పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. కేంద్రాలు మూతపడకుండా నామమాత్రంగా విధులు ముగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనికి మించిన భారంగా మారింది. ఆయాలు లేనిచోట అంగన్‌వాడీ టీచర్లే పిల్లలకు భోజనం తయారు చేస్తున్నారు. టీచర్లు లేనిచోట పిల్లలు ఖాళీగా కూర్చొని ఆడుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉండడంతో పనిచేస్తున్న సిబ్బందికి అదనపు పనిభారం తప్పడంలేదు. ప్రతిరోజూ ఆయాలు ఇంటి నుంచి పిల్లలను కేంద్రాలకు తీసుకొచ్చి వంటచేసి వడ్డించడం, తిరిగి పిల్లలను ఇండ్లకు పంపించడం చేస్తుంటారు. ఇక టీచర్ విద్యాబుద్ధులతోపాటు ప్రీ స్కూల్ సమయంలో ఆటలు నేర్పిస్తుంది. కానీ కొన్ని కేంద్రాల్లో ఆయాలు లేకపోవడంతో వారి బాధ్యతలను టీచర్లే చేస్తున్నారు. దీంతో సమయంలేక పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నారు. ఇక టీచర్లు లేని కేంద్రాల్లో విద్యాబోధన అందడం లేదు.. ఆయాలు పిల్లలను చూసుకుంటూ వంట చేసి వడ్డించి ఇండ్లకు పంపిస్తున్నారు. ఇన్‌చార్జి బాధ్యతలు మోస్తున్న టీచర్లు వారంలో ఒకటీ రెండ్రోజులు ఆ కేంద్రాలకు వెళ్తున్నారు. కేంద్రాలు దూరం కావడంతో వచ్చి వెళ్లడానికే సమయం సరిపోతుందంటూ టీచర్లు చెబుతున్నారు. ఖాళీలను భర్తీ చేసి అదనపు బాధ్యతల నుంచి ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతలకు సేవలు అందుతున్నాయి. మూడేళ్లలోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు, పాలు పంపిణీ, ఆరేళ్లలోపు పిల్లలకు పప్పు, ఆకుకూరలతో భోజనం, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణ చర్యలు తదితర కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతుంటాయి. విద్యార్థులకు ఆట వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్యను టీచర్లు అందిస్తారు. సిబ్బంది కొరత కారణంగా చాలా కేంద్రాల్లో ఈ సేవలన్నీ సక్రమంగా అందడం లేదు. ఆయా లేకపోవడంతో అదనపు పనులు చేయడం చాలా భారంగా ఉంటోంది. ఇండ్లకు వెళ్లి పిల్లలను కేంద్రా లకు తీసుకురావడంతోపాటు వంట చేసి వడ్డించటం, పిల్లలను తిరిగి ఇండ్లకు పంపించే బాధ్యత టీచర్లపైనే పడుతున్నది. దీనివల్ల ప్రీ స్కూల్ నిర్వహించలేకపోతున్నాం.

# మహిళలను రాణులుగా మారుస్తున్న ముద్ర..




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ఒక కుటుంబంలో చదువుకున్న మహిళ ఉంటే ఆ కుటుంబం ఎంతో ఉన్నత స్థాయికి చేరుతుంది అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ కుటుంబంతోపాటు సమాజం, దేశం కూడా ప్రగతి నడుస్తాయి. మహిళలు పారిశ్రామిక రంగంలో ఎదిగితే మరింత ప్రయోజనాలు కలుగుతాయి. ఆమె ఉన్నత స్థాయికి చేరడంతో పాటు ఆ పారిశ్రామిక రంగంలో ఉన్న మిగిలిన చాలామందికి కూడా ఉపాధి కలుగుతుంది. పొదుపుకు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతి కోసం ఇప్పటివరకు ఎన్నో చర్యలను చేపట్టింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా ఎంతో మంది మహిళలకు ప్రోత్సాహం అందిస్తుంది. అప్పటి రోజులలో మహిళలు ఎక్కువగా కూలి పనుల మీద ఆధారపడి బతికే వాళ్ళు. చిన్న పరిశ్రమల స్థాపన అనేది అప్పటి వారికి తెలియని అంశంగా ఉండేది. దీనికి ప్రధాన కారణం పెట్టుబడి అని చెప్పొచ్చు. అప్పట్లో తినడానికే తిండి లేక ఇబ్బంది పడే కుటుంబాలు పెట్టుబడిని ఎక్కడ నుంచి వస్తాయి. ఇటువంటి పరిస్థితిని పీఎంఎంవై చాలా సుమూలంగా మార్చిందని చెప్పొచ్చు.ఈ పథకం కింద మహిళలు రుణాలు పొంది టైలరింగ్ యూనిట్లు, బ్యూటీ పార్లర్స్, ఫుడ్ స్టాల్స్, అగ్రిపాసెసింగ్ యూనిట్స్ అలాగే దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. ఇది వారి జీవితంలో ఆర్థిక పరిస్థితులతో పాటు సమాజంలో వాళ్లకు గొప్ప మార్పును కూడా మెరుగుపరిచిందని చెప్పడంలో సందేహం లేదు. మహిళలు ఆర్థికంగా మెరుగుపడినప్పుడు వాళ్ళ పిల్లల చదువు మరియు ఆరోగ్యం కూడా బాగుంటుంది. మహిళలు వాటికి ఖర్చు చేయగలిగితే వారి ఆర్థిక స్తోమత కూడా మెరుగుపడుతుంది. ఈ క్రమంలో రాబోయే భవిష్యత్తు తరాలు ఉన్నతంగా ఎదుగుతాయి. ఈ విధంగా పీఎం ఎం వై సూక్ష్మ వ్యవస్థాపకులను ప్రోత్సహించడంతో పాటు సాధికారత మరియు ఆర్థికంగా చురుకైన మహిళలను తయారు చేస్తుందని చెప్పొచ్చు. ప్రధానమంత్రి ముద్ర యోజన రుణాలు తీసుకున్న వాళ్లలో సుమారు 68% వరకు మహిళలే ఉన్నారు.ఈ పథకం కింద రుణం తీసుకున్న మహిళలకు సిఏజిఆర్ 16 నుంచి 25 ఆర్థిక సంవత్సరాల మధ్య 13%గా ఉంటుంది. ఈ క్రమంలో మహిళల పొదుపులో 14% పెరిగాయి. ఈ పథకం కింద రుణాలను తీసుకోవడంతోపాటు వాటిని ఉపయోగించడం వలన జరిగిన ఆర్థిక ప్రగతిని కూడా ఇవి సూచిస్తున్నాయని తెలుస్తుంది. ప్రస్తుతం పీఎంఎంవై మెరుగైన ఫలితాలు సాధించిన క్రమంలో మహిళల సాధికారత మరియు ప్రగతి కోసం ప్రభుత్వం మరింత కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది. అర్హులైన మహిళలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడం అలాగే వ్యాపార విస్తరణకు అవకాశం కల్పించడం వంటివి చేయాల్సి ఉంది.


# చెల్లెమ్మకు దారేది..?



**కడప,తెలంగాణ దిశ:** వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు.

అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు.

కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనేళ్లన నుంచి అంటే 14 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు.



## ఆఫ్రికా దేశం నుంచి భారత్‌కు మరో 8 చీతాలు

**ఢిల్లీ,:** దేశంలో అంతరించిపోయిన చీతాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ప్రాజెక్ట్ చీతాలో భాగంగా ఆఫ్రికా నుంచి విడతల వారీగా చీతాలను భారత్‌కు తీసుకొస్తున్నారు. గతంలో దక్షిణాఫ్రికా, నమీబియా నుంచి విడతల వారీగా చీతాలను భారత్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో 8 చీతాలు రానున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని బోట్స్‌వానా నుంచి రెండు విడతల్లో చీతాలను భారత్‌కు తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ సమాచారం ఇచ్చింది. తొలి విడతలో భాగంగా మేలో 4 చీతాలను తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత మరో నాలుగు చిరుతలను తీసుకొచ్చేందుకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. దేశంలో చిరుత ప్రాజెక్ట్ కోసం ఇప్పటివరకు రూ.112 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. అందులో 67 శాతం మధ్యప్రదేశ్‌లో చిరుత పునరావాసానికి వెళ్లిందని వెల్లడించారు. కాగా, ప్రాజెక్ట్ చీతాలో భాగంగా కేంద్రం 22, సెప్టెంబర్ 17న నమీబియా నుంచి ఎనిమిది చిరుతలను భారత్‌కు తీసుకొచ్చింది. అందులో ఐదు ఆడ చీతాలు, మూడు మగ చీతాలు ఉన్నాయి. ఆ తర్వాత ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా నుంచి మరో 12 చిరుతలు వచ్చాయి. వీటన్నింటినీ మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లో వదిలారు. ఆ తర్వాత అనారోగ్య కారణాలతో పలు చిరుతలు మృతి చెందాయి. ప్రస్తుతం కూనో పార్క్‌లో 26 చిరుతలు ఉన్నాయి. వాటిలో 14 భారత్‌లో జన్మించిన కూన పిల్లలు. దేశంలో 71 ఏండ్ల క్రితం అంతరించి పోయిన చీతాలను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరిస్తు న్నది. ఇందులో భాగంగా ఆఫ్రికా దేశాల నుంచి విడుతల వారీగా దిగుమతి చేసుకుంటున్నది. కాగా, ప్రపంచంలోని 7 వేల చిరుతల్లో అధికంగా దక్షిణాఫ్రికా, నమీబియా, బోట్స్‌వానాలో నివసిస్తున్నాయి. అయితే నమీబియాలోనే చీతాలు అత్యధికంగా ఉన్నాయి.



# అణు చట్టాల్లో మార్పులు?

### అమెరికా సంస్థల కోసం మోడీ సర్కారు అడ్డగోలు చర్యలు
### విదేశీ కంపెనీలకు అవకాశమిస్తూ పార్లమెంటు సమావేశాల్లో సవరణలకు చర్యలు

**న్యూఢిల్లీ :** భారత్‌లోని అణు బాధ్యత చట్టాల్లో మోడీ సర్కారు మార్పులు తీసుకురానున్నట్టు తెలుస్తున్నది. విదేశీ సంస్థలను ఆకర్షించటం కోసం వీటిని సులభతరం చేసేందుకు కేంద్రం యోచిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వంలోని కొన్ని విశ్వసనీయ వర్గాలు ఈ విషయాన్ని తెలిపాయి. ఎక్విప్‌మెంట్ సప్లయర్స్(పరికరాల సరఫరాదారులు)పై ప్రమాద సంబంధిత జరిమానాలను పరిమితం చేయటానికి భారత్ తన అణు బాధ్యత చట్టాలను సులభతరం చేయాలని యోచిస్తున్నదని వివరించాయి. ముఖ్యంగా, యూఎస్ సంస్థలను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా మోడీ సర్కారు ఈ మార్పులు తీసుకురావటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అమెరికా అణు సంస్థలను ఆకర్షించటం ద్వారా 47 నాటికి అణు విద్యుత్ సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచి 100 గిగావాట్స్ (జీడబ్ల్యూ)కి చేరుకోవటాన్ని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నది. మోడీ సర్కారు అటువైపుగా ప్రతిపాదనలను చేస్తున్నట్టు తెలిసింది.

చట్టంలోని కీలక నిబంధన తొలగింపు: ఇందులో భాగంగా.. అణుశక్తి విభాగం రూపొందించిన ముసాయిదా చట్టం.. పౌర అణు బాధ్యత నష్ట చట్టం, 10లోని కీలకమైన నిబంధనను తొలగిస్తుందనీ, ఇది సరఫరాదారులను ప్రమాదాలకు అపరిమిత బాధ్యతకు గురి చేస్తున్నదని సంబంధిత వర్గాలు వివరించాయి. అయితే, ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ), ఆర్థిక మంత్రిత్వ శాఖ లు ఇప్పటి వరకు స్పందించలేదు. భారత్‌కు స్వచ్ఛమమైన, అత్యవసర అణుశక్తి అవసరమని డెలాయిట్ దక్షిణాసియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ దేబాసిశ్ మిశ్రా తెలిపారు. బాధ్యత పరిమితి అణు రియాక్టర్ల సరఫరాదారుల ప్రధాన ఆందోళనను తొలగిస్తుందని చెప్పారు. ఈ మార్పులు ప్రధానంగా అపరిమిత ప్రమాదాల కారణంతో ఏండ్లుగా దూరంగా ఉన్న జనరల్ ఎలక్ట్రిక్ కో, వెస్టింగ్ హౌస్ ఎలక్ట్రిక్ కో వంటి యూఎస్ సంస్థల ఆందోళనలను తగ్గిస్తాయని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది.

అమెరికాతో వాణిజ్యం కోసం..: అమెరికాతో వాణిజ్యం కోసం భారత్ ఈ చట్టం ఆమోదాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. గతేడాది 191 బిలియన్ డాలర్ల(రూ.16.30 లక్షల కోట్లకు పైగా) నుంచి 30 నాటికి 500 బిలియన్ డాలర్ల(రూ.42.69 లక్షల కోట్లకు పైగా)కు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచే లక్ష్యంతో భారత్,

యూఎస్ మధ్య ఈ ఏడాది వాణిజ్య ఒప్పంద చర్చల కోసం సవరించిన చట్టం ఆమోదం చాలా కీలకమని విశ్లేషకులు అంటున్నారు. ఈ ఏడాది జులైలో ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సవరణలకు ఆమోదం లభిస్తుందని మోడీ సర్కారు విశ్వసిస్తున్నట్టు తెలిసింది. ప్రతిపాదిత సవరణల ప్రకారం.. ప్రమాదం జరిగినపుడు సరఫరాదారు నుంచి పరిహారం పొందే ఆపరేటర్ హక్కు.. ఒప్పందం విలువకు పరిమితం చేయబడుతుంది. ఇది ఒప్పందంలో పేర్కొనవల్సిన కాలానికి కూడా లోబడి ఉంటుంది. అయితే, ఒక ఆపరేటర్ సరఫరాదారుల నుంచి కోరే పరిహారం మొత్తానికి, విక్రేతను ఎంతకాలం వరకు జవాబుదారీగా ఉంచవచ్చనే దానిపై చట్టం పరిమితిని నిర్వచించలేదు. ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన పారిశ్రామిక ప్రమాదమైన భోపాల్ గ్యాస్ విపత్తు నుంచి భారతదేశ అణు బాధ్యత చట్టం,

10 ఉద్భవించింది. భోపాల్ గ్యాస్ విపత్తు ఘటనలో యూఎస్ మల్టీనేషనల్ యూనియన్ కార్బైడ్ కార్ప్ యాజమాన్యంలోని కర్మాగారంలో 5000 మందికి పైగా మరణించారు. యూనియన్ కార్బైడ్ 1989లో కోర్టు వెలుపల 470 మిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించటానికి అంగీకరించింది. ప్రస్తుత అణుబాధ్యత చట్టం విదేశీ కంపెనీలను మార్కెట్ నుంచి సమర్థవంతంగా మూసివేసింది. అలాగే, 08 అణు సహకారంపై ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుంచి యూఎస్-భారత్ సంబంధాలను దెబ్బతీసింది.

'అణు'పెట్టుబడులపై కేంద్రంతో భారతీయ కంపెనీల చర్చలు: పెరుగుతున్న ఇంధన డిమాండ్ నేపథ్యంలో భారత్ అణుశక్తిపై ప్రధానంగా దృష్టి సారించిందని నిపుణులు చెప్తున్నారు. ఇందులో భాగంగా ప్రయివేటు భారతీయ కంపెనీలు అలాంటి ప్లాంట్లను నిర్మించటానికి అనుమతించాలని ప్రతిపాదించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాపవర్, అదానీ పవర్, వేదాంత లిమిటెడ్ వంటి భారతీయ కంపెనీలు ఈ రంగంలో దాదాపు 5.14 బిలియన్ డాలర్ల(రూ.43,888 కోట్లకు పైగా) చొప్పున పెట్టుబడి పెట్టేందుకు ఇప్పటికే చర్చలు జరపటం గమనార్హం.

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

**ఏలూరు,తెలంగాణ దిశ:** మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది.

గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు

శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి.

ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే

ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# భారీగా పెరుగుతున్న కాస్ట్ ఆఫ్ లివింగ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం అద్దె రేట్లు హైదరాబాదులో ఎలా ఉన్నాయో చూద్దాం..ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యా ప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది.హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది.హైదరాబా దులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని . కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది.



# ఆకలి సరిగ్గా అవడం లేదా..
# ఆహారం తినాలనిపించడం లేదా..
## అయితే ఈ చిట్కాలను
# పాటించండి..

**తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి తగ్గేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. జీర్ణాశయం లో ఎంజైమ్‌లు లేదా జీర్ణ రసాల ఉత్పత్తి తగ్గడం, లివర్ పనితీరు మందగించడం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల కూడా ఆకలి ఉండదు. దీంతో ఆహారం సరిగ్గా తినలేకపోతుంటారు. అయితే పలు రకాల చిట్కాలను పాటిస్తే అజీర్తిని తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేయవచ్చు. దీంతో ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి అసలు లేని వారు కొన్ని చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**

**మిరియాలు..:** ఆకలిని పెంచడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. మిరియాలను పొడిగా చేసి చిటికెడు మోతాదులో తీసుకుని కాస్త తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు చప్పరించాలి. దీంతో అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడిని మజ్జిగలో కలిపి తాగుతున్నా ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. మిరియాలలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. జీర్ణ రసాలు సక్రమంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఆకలి పెరుగుతుంది. మిరియాలను తేనెతో కలిపి తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మలబద్ధకం తగ్గుతుంది. మిరియాలతో కషాయం తయారు చేసి కూడా తాగవచ్చు.

**అల్లం రసం..:** ఆకలిని పెంచేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఒక టీస్పూన్ అల్లం రసాన్ని ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు సేవించాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవన్నీ పైత్యాన్ని తగ్గిస్తాయి. వికారం, అజీర్తి సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఆకలి పెరిగేలా చేస్తాయి. ఆకలి లేని వారు రోజూ అల్లం రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గి ఆకలి పెరుగుతుంది. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే మంచి ఫలితం ఉంటుంది.

**యాలకులు..:** యాలకులను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత రాత్రి పూట ఒక యాలక్కాయను నేరుగా అలాగే నమిలి తినాలి. ఇది అజీర్తిని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో గ్యాస్ ఉత్పత్తిని అరికడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. యాలకులను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా తగ్గుతుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలక్కాయను రాత్రిపూట తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పిప్పిళ్ల చూర్ణం పావు టీస్పూన్ మోతాదులో తీసుకుని దానికి ఒక టీస్పూన్ తేనెను కలిపి రాత్రి పూట నిద్రకు ముందు తీసుకోవాలి. ఈ మిశ్రమం ద్వారా ఆకలి పెరగడమే కాదు, పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరుగుతుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తే ఆకలిని పెంచుకోవడమే కాదు, ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం..!

న్యూఢిల్లీ, : సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం. అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పారు ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 14లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# ఆతిథ్యంలోనూ అత్తెసరే..



అతిథి మర్యాదలు చేయడంలో ఆడవాళ్లే ముందుంటారు. ఇంటికి చుట్టాలు వచ్చినా.. స్నేహితులు వచ్చినా ఆత్మీయంగా చూసుకుంటారు. అందుకే.. ఆతిథ్యరంగంలోనూ ఆడవాళ్లే ఆధిపత్యం చెలాయిస్తున్నారు. హాస్పిటాలిటీలో మహిళల వాటా 52 శాతంగా లెక్కతేలింది. అయితే.. నాయకత్వంలో మాత్రం వెనకబడి పోతున్నారు. కేవలం 30 శాతం మంది మాత్రమే కీలక పదవుల్లో ఉంటున్నారట. 'ఎంపవరింగ్ ఉమెన్ ఇన్ హాస్పిటాలిటీ' నిర్వహించిన ఓ సర్వే ఇందుకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించింది. ఆతిథ్య రంగంలో మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్నా.. ఉన్నత స్థాయిల్లో వారికి ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ఈ సర్వే పేర్కొంటున్నది. హాస్పిటాలిటీ రంగంలో 23 వరకు సీఈవో స్థాయిల్లో మహిళల వాటా కేవలం 6 శాతం మాత్రమే. ఇక వేతనాల్లోనూ మహిళలపట్ల వివక్ష కనిపిస్తున్నట్లు తేలింది. ఆతిథ్య, పర్యాటక రంగాల్లో పురుషుల కంటే మహిళలు సగటున 14.7 శాతం తక్కువగా వేతనం అందుకుంటున్నారట. అయితే, గతేడాదితో పోలిస్తే వారి జీతభత్యాలు 4.2 శాతం నుంచి 5.2 శాతానికి పెరగడం గమనార్హం. వృత్తిపరమైన విభజన వల్లే ప్రమోషన్లు, జీతాల్లో అసమానత ఉన్నదని పరిశోధకులు అంటున్నారు. జీతాలు అందించే నాయకత్వ పదవుల్లో పురుషులే ఎక్కువగా ఉంటున్నారు. తక్కువ వేతన ఉద్యోగాలైన ఫ్రంట్‌లైన్ సర్వీసుల్లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువ.

దాంతోపాటు ఇంటి సంరక్షణ బాధ్యతల కారణంగా మహిళలు పార్ట్‌టైమ్, సౌకర్యవంతమైన పాత్రల్లోనే పనిచేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది వారి ప్రమోషన్‌లు, వేతన పెరుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని సర్వేకారులు వెల్లడించారు. అయితే, ఆతిథ్యరంగంలో మహిళలకు మార్గదర్శకత్వం కల్పించడంతోపాటు, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లను విస్తరించడం వల్ల వాళ్లు మరింతగా రాణించే అవకాశం ఉన్నదని చెబుతున్నారు.

# కొబ్బరినీళ్లకు తోడుగా..

వేసవితాపాన్ని తీర్చడంలో కొబ్బరినీళ్లు ముందుంటాయి. పొటాషియం, మెగ్నీషియం, సోడియంలాంటి ఎలక్ట్రోలైట్లతోపాటు అనేక పోషకాలతో నిండిన ఈ నీళ్లు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరాన్ని హైడ్రేటె డ్‌గా ఉంచడంతోపాటు కండరాలు, నరాల పనితీరుకు మద్దతుని స్తాయి. అలాంటి కొబ్బరినీళ్లకు ఇతర పదార్థాలను జోడించడం ద్వారా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.

పుదీనా : కొబ్బరి నీళ్లకు పుదీనాను జోడిస్తే.. అద్భుతమైన రిఫ్రెషింగ్ డ్రింక్ తయారవుతుంది. ఇది శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు.. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

నిమ్మరసం : విటమిన్ సితోపాటు హైడ్రేషన్‌కు మద్దతునిచ్చే ఎంజైమ్‌లు నిమ్మరసంలో పుష్కలంగా ఉంటాయి. ఆమ్ల స్వభావం కలిగిన నిమ్మరసం, ఆల్కలీన్ కొబ్బరినీళ్లతో కలిసి.. శరీర పీహెచ్‌ను సమతుల్యం చేయడంలో సాయపడుతుంది.

తేనె : కొబ్బరినీళ్లకు తేనె కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతున్నది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైములు, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోని ఖనిజాలతో కలిసి.. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి.



చియా విత్తనాలు : ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభించే చియా విత్తనాలను కొబ్బరినీళ్లలో కలిపితే.. శరీరానికి కావాల్సిన శక్తినిచ్చే పానీయం సిద్ధమవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉండటంలో సహాయపడుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

నల్ల ఉప్పు : కొబ్బరినీళ్లలోని పొటాషియం, మెగ్నీషియం.. నల్ల ఉప్పులోని సోడియం, ఐరన్, సల్ఫర్ వంటి ఖనిజాలు కలిసి.. ఎలక్ట్రోలైట్ రిచ్ డ్రింక్‌గా తయారవుతుంది. నల్ల ఉప్పులోని కార్మినేటివ్ లక్షణాలు.. ఆకలిని నిరోధిస్తాయని ఆయుర్వేదం చెబుతున్నది. ఇవి కొబ్బరినీళ్లతో కలిసినప్పుడు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.


# దురలవాట్లతో కాలేయ అనారోగ్యం



కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీక రించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జిం చడం, అత్యవసర జీవ పదార్థాలను తయారు చేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవా లకు సరఫరా చేయటం లాంటి 500 పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస పరిజ్ఞానర మనకు వుండాలి. లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలచి జీవనశైలిని మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తం గా దాదాపు లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయసుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరం. శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" పాటిస్తున్నాం. ఈ ఏడాది ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యాని కి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి. ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారక జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాలు కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరి చర్మం/కళ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి. మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితమౌతుంది. ఆరోగ్యం సమకూరుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

# ప్రముఖ బ్రాండ్ టూత్‌పేస్ట్‌లలో హానికారక పదార్థాలు..

## ల్యాబ్ పరీక్షల్లో దిగ్భ్రాంతికర ఫలితాలు..!



న్యూఢిల్లీ : సురక్షితం లేదా ప్రకృతి సిద్ధం అంటూ నిత్యం ఆకట్టుకునే ప్రకటనలు గుప్పించే డజన్ల కొద్దీ టూత్‌పేస్ట్ బ్రాండులలో చాలా వరకు సీసం, ఆర్సెనిక్, పాదరసం, కాడ్మియంతోసహా ప్రమాదకర భార లోహాలు ఉన్నాయన్న వాస్తవం తాజా పరిశోధనలో బయటపడింది. లాడ్ సేఫ్ మామా సంస్థ 51 టూత్‌పేస్టు, టూత్ పౌడర్ ఉత్పత్తులను థర్డ్-పార్టీ ల్యాబ్ పరీక్షలు నిర్వహించగా దిగ్భ్రాంతికర ఫలితాలు వెల్లడయ్యాయి. 90 శాతం ఉత్పత్తులలో సీసం ఉన్నట్లు వెల్లడి కాగా దీర్ఘకాలం ఆరోగ్యంపై ప్రభావం చూపే హానికరమైన లోహమైన ఆర్సెనిక్ 65 శాతం ఉత్పత్తులలో ఉన్నట్లు తేలింది. అయితే, ఆరోగ్యానికి హాని చేసే వీటిపై ఎవరికీ ఆందోళన లేకపోవడం ఆశ్చర్యకరమని లీడ్ సేఫ్ మామా వ్యవస్థాపకురాలు తమారా రూబిన్ పేర్కొన్నారు. క్రెస్ట్, సెన్సోడైన్, కోల్గేట్, టామ్స్ ఆఫ్ మైనే తదితర బ్రాండ్లకు చెందిన పేస్టులు, పౌడర్లలో ఆందోళనకరమైన ఫలితాలు బయటపడ్డాయని ఆమె చెప్పారు. పిల్లల టూత్‌పేస్టులు సైతం: పిల్లలు వాడే టూత్‌పేస్టు బ్రాండ్లలో సగం వరకు(47శాతం)పాదరసం

ఉన్నట్లు పరీక్షలో తేలిందని రూబిన్ చెప్పారు. 35 శాతం పిల్లల బ్రాండ్లలో మరో ప్రమాదకర భార లోహం కాడ్మియం ఆనవాళ్లు కనిపించాయని తెలిపారు. కొద్దిపాటి సీసం కూడా తీవ్ర ఆరోగ్య సమస్యలను సృష్టించగలదని ఆమె చెప్పారు. సీసం వల్ల ఆరేండ్ల లోపు పిల్లలలో బాగు చేయలేనంత మానసిక, ఆరోగ్య సమస్యలు వస్తాయని, వాటి పరిమాణం పెరిగితే అది ప్రాణనష్టం కూడా చేకూర్చగలదని ఆమె ఆందోళన చెందారు.

ఏ బ్రాండ్లు హానికరం?: ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షలలో అనేక ప్రముఖ బ్రాండ్లకు చెందిన టూత్‌పేస్టులు హానికరమని తేలింది. వీటిలో ఆర్గానిక్ లేదా డాక్టర్లచే సిఫార్సు చేయబడిన అంటూ ప్రకటనలు ఇచ్చేవి కూడా ఉండడం విశేషం. క్రెస్ట్, సెన్సోడైన్, టామ్స్ ఆఫ్ మైనే, కోల్గేట్, డాక్టర్ బ్రానర్స్ డేవిడ్స్, డాక్టర్ జెన్, డాక్టర్ బ్రైట్ మొదలైనవి ఈ హానికర బ్రాండ్ల జాబితాలో ఉన్నాయి.

మీరేం చేయాలంటే: టూత్‌పేస్టులను కొనేముందు దానిపైన ప్రకృతి సిద్ధమైన లేదాఫ్లోరైడ్ రహిత వంటి లేబుల్స్ ఉన్నవైతే అవి సురక్షితం అని పూర్తిగా భావించనవసరం లేదు. టూత్‌పేస్టులో ఉన్న పదార్థాలు ఏమిటో నిశితంగా చదవాల్సి ఉంటుంది.

# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

వరంగల్ ,: ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు

దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుం డగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారుఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండ టంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215